PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 282 ఎడిటర్: నయూంపాషా పేజీలు - 08 రూ - 03/- బుధవారం 08 అక్టోబర్ 2025

**కొమురం భీమ్ ఆశయ సాధనకు కృషి**




**ఖమ్మం నగరాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దుదాం**




# బిసి రిజర్వేషన్లపై
# నేడు హైకోర్టులో విచారణ

## మంత్రులు అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష

### అభిషేక్ సింఘ్వీతో తాజాగా చర్చ

**హైదరాబాద్,అక్టోబర్ 07(పిసిడబ్ల్యూ న్యూస్):** బీసీ రిజర్వేషన్ల అంశాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. సామాజిక న్యాయం దిశగా చారిత్రాత్మక నిర్ణయంగా భావిస్తున్న ఈ వ్యవహారంలో ఏ మాత్రం నిర్లక్ష్యం జరగకుండా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నారు. బుధవారం హైకోర్టులో కేసు విచారణకు రానున్న సందర్భంగా మంత్రులు, న్యాయనిపుణలుతో చర్చించారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.



ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశం సామాజిక సమతుల్యతకు సంబంధించిన కీలకమైన అంశమని ప్రభుత్వం భావిస్తోంది. కేసు పురోగతిని గంట గంటకు పర్యవేక్షిస్తూ, న్యాయపరంగా ఏ మార్పులు వచ్చినా తక్షణమే వ్యూహాన్ని సవరించుకునేలా ప్రత్యేక టీమ్‌ను సీఎం రేవంత్ ఏర్పాటు చేశారు. న్యాయ పోరాటంతో పాటు రాజకీయ, సామాజిక వర్గాల మద్దతు కూడగట్టే ప్రయత్నాలు కూడా సమాంతరంగా కొనసాగుతున్నాయి. సుప్రీంకోర్టు నుంచి హైకోర్టు దాకా ప్రతి దశలోనూ బీసీల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం తన పూర్తి శక్తిని మిగతా2లో...

# పత్తి రైతులకు
# అండగా ఉంటాం

- సిసిఐకి మాత్రమే పంటలను అమ్ముకోవాలి
- కేంద్రమంత్రి గిరిరాజ్‌తో కిషన్ రెడ్డి చర్చలు



**హైదరాబాద్,07(పిసిడబ్ల్యూ న్యూస్):** పత్తి రైతులకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి భరోసా కల్పించారు. అన్నదాతలు తక్కువ ధరకు పత్తిని బయట అమ్మవద్దని.. ఆలస్యమైన సీసీఐ పత్తిని కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. పత్తి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకి పంటని అమ్మాలని సూచించారు. 12 శాతం కంటే తక్కువ తేమ ఉన్న కాటన్ కార్పొరేషన్ కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. పంటని అమ్మడానికి 122 పత్తి కొనుగోలు కేంద్రాలు ఉంటాయని.. ఎవరైనా రైతులను మోసం చేస్తే వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తరపున రైతులకు అండగా ఉంటామని మాటిచ్చారు. పత్తిని చివరి వరకు కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌తో కిషన్‌రెడ్డి ఢిల్లీలో సమావేశం అయ్యారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలపై గిరిరాజ్ సింగ్‌తో కిషన్‌రెడ్డి చర్చించారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలపై గిరిరాజ్ సింగ్‌కి విజ్ఞాపనలు అందజేశారు కిషన్‌రెడ్డి. పత్తిలో తేమ 12 శాతం మించకుండా ఉండాలని సూచించారు. కాటన్ కొనుగోలు విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి మిగతా2లో...

# రూ.300కోట్ల దాల్ ట్రేడ్ కేసు

### - తెలుగు రాష్ట్రాల్లో ఐటి సోదాలు




**హైదరాబాద్, 07(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల ఐటీ సోదాలు జరుగుతున్నాయి. ఏపీ, తెలంగాణలోని 25 చోట్ల అధికారులు తనిఖీలు చేపట్టారు. రూ.300 కోట్ల దాల్ ట్రేడ్ కేసులో హైదరాబాద్, గుంటూరు, విజయవాడ, కర్నూలు, విశాఖపట్నం ప్రాంతాలో మిగతా2లో...

# పొన్నం, అడ్లూరి
# మధ్య వ్యవహారం

### పరస్పర విమర్శలతో వేడెక్కిన రాజకీయం
### సమన్వయంతో కలసి ముందుకు వెళ్లాలన్న పిసిసి చీఫ్
### కాంగ్రెస్ అగ్రనేతలను కలిసి ఫిర్యాదు చేస్తానన్న అడ్లూరి



**హైదరాబాద్, 07(పిసిడబ్ల్యూ న్యూస్):** జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. మంత్రి పొన్నం వ్యాఖ్యలపై తాజాగా, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్పందిస్తూ.. ఓ వీడియోను విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన పొరపాటును ఒప్పుకొని క్షమాపణ చెబితే పొన్నంకు గౌరవంగా ఉంటుంద న్నారు. మాదిగలు అంటే మీకు అంత చిన్న చూపా, అని సీరియస్ అయ్యారు. అన్న మాటను సమర్థించుకుని ఇప్పటి వరకు రియాక్ట్ కాకుండా ఉన్నావంటే ఈ విషయం మిగతా2లో...



# నగరంలో బస్ ఛార్జీల పెంపు దారుణం

### 9న ఛలో బస్ భవన్‌కు బిఆర్ఎస్ పిలుపు

**హైదరాబాద్,అక్టోబర్ 07(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆర్టీసీ చార్జీల పెంపునకు నిరసనగా ఈ నెల 9వ తేదీన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఛలో బస్ భవన్కి పిలుపునిచ్చింది. ఛార్జీల పెంపు పేదలపై భారం పడుతందని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఛలో బస్ భవన్ ధర్నాలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుతో సహా.. మిగతా2లో...

# స్థానిక ఎన్నికల్లో పోటీకి
# మల్లన్న సిద్ధం

- పార్టీకి గుర్తు కేటయించాలని హైకోర్టులో పిటిషన్
- తగు చర్యలు తీసుకోవాలసి ఇసిని ఆదేశించిన హైకోర్టు




**హైదరాబాద్,అక్టోబర్ 07(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగా ణ రాజ్యాధికార పార్టీ స్థానిక ఎన్నికలకు సన్నద్ధం అవుతోంది. బిసిలకు రాజ్యాధికారం లక్ష్యంగా ఏర్పడ్డ ఈ పార్టీ రానున్న స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని చూస్తోంది. ఈ మేరకు పార్టీ వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. రాజ కీయ పార్టీ గుర్తింపు, పార్టీ గుర్తుపై హైకోర్టులో మల్లన్న పిటిషన్ దాఖలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీలు కల్పించాలని పిటిషనర్ నవీన్ కోరారు. ఈ పిటిషన్‌పై మంగళ వారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ అభ్యర్థనను పరిశీలించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.కాగా.. తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు,

మిగతా2లో...



# హైకోర్టు తీర్పుకు లోబడే గ్రూప్-1 నియామకాలు

### - స్టే ఇచ్చేందుకు నిరాకరించిన సుప్రీంకోర్టు

**హైదరాబాద్,అక్టోబర్ 07(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ గ్రూప్-1 నియామకాలపై అడ్డంకులు తొలిగాయి. దీనిపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. దీంతో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు ఊరట లభించింది. హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చే తుది ఉత్తర్వులకు అనుగుణంగా నియామకాలు ఉండాలని స్పష్టం చేసింది. గ్రూప్-1 నియామకాలపై ఇటీవల హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై పలువురు అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులకు అనుగుణంగా.. ఎంపికైన వారికి నియామక పత్రాలు అందిచడంపై స్టే ఇవ్వాలని కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ మిగతా2లో...

# ఎన్డీఎస్‌ఏ నివేదిక ప్రకారమే
# కాళేశ్వరం మరమ్మత్తులు

- తుమ్మడిహట్టిపై రెండు ప్రత్యామ్నాయాలు
- అధికారులతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్,అక్టోబర్ 07(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎన్డీఎస్ఏ నివేదిక ప్రకారమే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల మరమ్మతులు చేపడతాం అని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు.. డిజైన్ల రూపొందిం చేందుకు జాతీయ నైపుణ్య సంస్థల కోసం నోటిఫికేషన్ ఇచ్చాం అని అన్నారు. శాస్త్రీయ పద్ధతిలో పారదర్శకంగా మరమ్మతులు చేపడ తాం అన్నారు. తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. నీటిపా రుదల శాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో మంత్రి సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తుమ్మిడి హట్టి విషయంలో రెండు ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. కాలువల విషయంలో ఈనెల 22 లోపు నిర్ణయం తీసుకుంటామన్నారు. మైలారం ద్వారా సుందిళ్లకు ఒక కాలువ ప్రతిపాదన, నేరుగా ఎల్లంపల్లికి నీటి తరలింపు ఇంకో ప్రతిపాదన ఉంది. వ్యయం, హైడ్రాలిక్, ఇంధనం, అన్నీ పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం అన్నారు. రెండు ప్రతిపాదనలపై ఇంజినీర్లు 2 వారాల్లోపు నివేదిక ఇవ్వాలని కోరాం. 2027 డిసెంబర్ నాటికి ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తి చేయాలన్నది మా లక్ష్యం. వర్షాలు తగ్గిన వెంటనే పనులు ప్రారంభిస్తాం. డిండి ఎత్తిపోతలపై అధికారులు 3 రోజుల్లోగా నివేదిక అందించాలి‘ అని ఉత్తమ్ అన్నారు.

## బిసి రిజర్వేషన్లపై నేడు హైకోర్టులో విచారణ

(మొదటి పేజీ తరువాయి)

వినియోగిస్తోంది. సుప్రీంకోర్టులో జరిగిన విచారణ సందర్భంగా తెలంగాణ తరపున ప్రముఖ న్యాయ నిపుణులు అభిషేక్ సింగ్వి, సిద్దార్థ దవే లు హాజరై వాదనలు వినిపించారు. ఈ విచారణకు ముందే సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన దిశానిర్దేశాలు ఇవ్వడంతో, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి లతో కూడిన బృందం ఢిల్లీ వెళ్లి న్యాయ నిపుణులతో విస్తృతంగా చర్చించింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా భట్టి విక్రమార్క, మంత్రుల బృందం స్వయంగా సుప్రీంకోర్టు విచారణను ప్రత్యక్షంగా పర్యవేక్షించింది. ఈ క్రమంలో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింగ్వి తో ఫోన్ లో మాట్లాడారు. బుధవారం హైకోర్టులో జరగనున్న బీసీ రిజర్వేషన్ల కేసు విచారణకు స్వయంగా హాజరై వాదనలు వినిపించాలని ఆయన కోరారు. ఈ విషయమై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఢిల్లీలో సింగ్విని కలసి ఇదే విషయమై విజ్ఞప్తి చేశారు. బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత సున్నితమైనదని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా న్యాయస్థానంలో బలమైన వాదనలు వినిపించాలని వారు కోరారు. హైకోర్టులో జరగనున్న విచారణకు ముందు, కేసు పురోగతిపై సమగ్ర సమీక్ష జరపాలని సీఎం నిర్ణయించారు.

## రూ.300కోట్ల దాల్ ట్రేడ్ కేసు

(మొదటి పేజీ తరువాయి)

సోదాలు కొనసాగుతున్నాయి. ఏపీలో గత ప్రభుత్వ హయాంలో పలు ట్రేడింగ్ కంపెనీలు భారీగా నగదు లావాదేవీలు జరిపినట్లు అధికారులు చెబుతున్నారు. 2024 ఎన్నికల సమయంలోనూ భారీగా నగదు విత్‌డ్రా చేసినట్లు ఐటీ శాఖ గుర్తించింది. పలు ట్రేడింగ్ కంపెనీలు పౌరసరఫరాల శాఖ నుంచి అనుమతులు పొంది పప్పు దినుసులు సరఫరా చేయకపోయినట్లు ఆరోపణలు ఉన్నాయి. విశాఖపట్నంలో హిందుస్థాన్ ట్రేడర్స్, కర్నూలులు వీకేర్ గ్రూప్‌లో సోదాలు జరిగాయి.

## నగరంలో బస్ ఛార్జీల పెంపు దారుణం

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ నేతలు పాల్గొంటారని తెలిపారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడారు. నందినగర్ నుంచి కేటీఆర్.. మెహిదీపట్నం నుంచి హరీశ్‌రావు బస్సులో ప్రయాణం చేసి బస్ భవన్‌కి చేరుకుంటారని చెప్పుకొచ్చారు తలసాని శ్రీనివాస్ యాదవ్. పెంచిన బస్సు చార్జీలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఉచిత ప్రయాణం అంటూనే.. వాళ్ల కుటుంబ సభ్యులపై భారం వేయడం అన్యాయమని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి కోల్పోయిన వారి సంఖ్యనే ఎక్కువని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రియల్ ఎస్టేట్ పడిపోయిందని ఆరోపించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో కూడా చెప్పిందని గుర్తుచేశారు తలసాని శ్రీనివాస్ యాదవ్. గౌలిగూడ బస్ డిపోను రూ.400కోట్లకు ప్రైవేట్ వాళ్లకి ఇచ్చారని ఆరోపించారు. మియాపూర్, ఉప్పల్‌తో సహా.. వివిధ డిపోలను ప్రైవేటీకరణ చేయబోతున్నారని విమర్శించారు. ఆర్టీసీని ప్రైవేటీకరణ చేసి కార్మికులను ముంచాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చూస్తోందని ధ్వజమెత్తారు. ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులను స్వాగతిస్తున్నామని.. కానీ ఆర్టీసీ డ్రైవర్లతోనే ఎలక్ట్రిక్ బస్సులను నడపాలని సూచించారు. ఎలక్ట్రిక్ వాహనాలు నడపడానికి ఆర్టీసీ ఉద్యోగులకు ట్రైనింగ్ ఇవ్వాలని సూచించారు.

## స్థానిక ఎన్నికల్లో పోటీకి మల్లన్న సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

రాజ్యాధికారం లక్ష్యంగా ఇటీవల తెలంగాణ రాజ్యాధికార పార్టీని తీన్మార్ మల్లన్న స్థాపించిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 17న తాజ్ కృష్ణ హోటల్‌లో పార్టీని స్థాపించారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండాను ఎరుపు, ఆకుపచ్చ రంగుల్లో రూపొందించారు. జెండా మధ్యలో పిడికిలి బిగించిన చేయితో పాటు కార్మిక చక్రం, వరి కంకులు ఉన్నాయి. జెండాపై భాగంలో ఆత్మగౌరవం, అధికారం, వాటా నినాదాలను రాశారు. పిడికిలి కింది భాగంలో పార్టీ పేరును ముద్రించారు.అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని న్యాయస్థానాన్ని మల్లన్న కోరడం.. చట్టపరంగా చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో... మల్లన్నకుఎన్నికల సంఘం ఎలాంటి గుర్తును కేటాయిస్తుందో అన్న ఆసక్తి పెరిగింది.

## హైకోర్టు తీర్పుకు లోబడే గ్రూప్-1 నియామకాలు

(మొదటి పేజీ తరువాయి)

జోయమాల్య బాగ్చిల ధర్మాసనం విచారణ జరిపింది. సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులపై డివిజన్ బెంచ్ మధ్యంతర ఆదేశాలు ఇవ్వడంపైనా అభ్యర్థుల తరఫు న్యాయవాది అభ్యంతరం తెలిపారు. వాదనల అనంతరం.. స్టే ఇచ్చేందుకు ధర్మాసనం నిరాకరించింది. ఈ కేసుకు సంబంధించిన ప్రధాన పిటిషన్లన్నీ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో ఈనెల 15న విచారణకు రానున్న నేపథ్యంలో జోక్యం చేసుకోవడానికి నిరాకరిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. ఈలోగా చేపట్టిన నియామకాలన్నీ.. రిట్ అప్పీల్స్‌పై ఇచ్చే ఫలితానికి లోబడి ఉంటాయని, హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పాటించాలని సుప్రీంకోర్టు సూచించింది. అవకాశం ఉన్నంత త్వరగా పిటిషన్లపై విచారణ ముగించి తగిన ఆదేశాలు ఇవ్వాలని ధర్మాసనం సూచించింది. ఈ కేసుకు ప్రాధాన్యత ఇచ్చి విచారణ పూర్తి చేయాలని సూచిస్తూ.. సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై విచారణను ధర్మాసనం ముగించింది.

## కొమురం భీమ్ ఆశయ సాధనకు కృషి

- **ఆదివాసీల అభివృద్ధితోనే ఇది సాధ్యం**
- **వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించిన మంత్రి సీతక్క**



**హైదరాబాద్,అక్టోబర్ 07(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆదివాసీల అభివృద్ధితోనే కొమరం భీం ఆశయాలు నెరవేరుతాయని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు. ఆయన ఆశయాల కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఐటీడీఏ ఏర్పాటులోనూ కొమరం భీం స్ఫూర్తి ఉందన్నారు. ఆదివాసీల ఆరాధ్య దైవం కొమరం భీం వర్ధంతి సందర్భంగా ట్యాంక్ బండ్‌పై ఆ మహానీయుడు విగ్రహానికి మంత్రి సీతక్క పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కొమరం భీం వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని.. దానికి అనుగుణంగా ప్రత్యేక జీవో ఇచ్చామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆ మహానాయకుడి వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. కొమరం భీం పోరాటం.. ఆత్మగౌరవం కోసం చేసిన పోరాటమని చెప్పుకొచ్చారు. మా గుడాల్లో మా రాజ్యం కావాలని మా అడవుల మీద మాకు హక్కు ఉండాలని పోరాటం చేశారని గుర్తు చేశారు. వారి పోరాటాల ఫలితంగానే రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, తొలి ప్రధాని నెహ్రూ ఆదివాసి గిరిజనులకు రాజ్యాంగంలో ప్రత్యేక రక్షణలు కల్పించారని తెలిపారు. కొమరం భీం స్ఫూర్తితో గిరిజన మంత్రిత్వ శాఖ ఏర్పాటు అయ్యిందని వెల్లడించారు. రాజ్యాంగంలో ఈశాన్య రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తి కల్పించారన్నారు. మైదాన ప్రాంత రాష్ట్రాల్లోని ఆదివాసీల పరిరక్షణ కోసం షెడ్యూల్ 5ను రాజ్యాంగంలో చేర్చారని చెప్పారు.

## పత్తి రైతులకు అండగా ఉంటాం

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. 122 సెంటర్లలో పత్తి కొనుగోలు జరుగుతోందని తెలిపారు. తేమశాతం కొలిచే మిషన్లు కొనుగోలు కేంద్రాల్లో ఉంటాయని వెల్లడించారు. రైతులకు అండగా 122 సెంటర్లలోని కమిటీలు ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కేంద్ర జోలి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌ని తాను కలిశానని తెలిపారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలను వివరించానని పేర్కొన్నారు. తెలంగాణలో కేవలం పత్తి కొనుగోలు ద్వారా కేంద్ర ప్రభుత్వం రూ.65 వేల కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. తెలంగాణలో మౌలిక వసతులు పెంచాలని సూచించారు. కాటన్ ఉత్పత్తి కేంద్రాలు పెంచాలని దిశానిర్దేశర చేశారు. మహారాష్ట్ర కోలలో హై డెన్సిటీ ఎ÷-లాంటేషన్ చేస్తున్నారని, తెలంగాణలో ఎందుకు చేయడం లేదని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ తనను అడుగుతున్నారని చెప్పుకొచ్చారు. రైతుల్లో అవగాహన తీసుకురావాలని సూచించారు. పత్తిలో తేమశాతం తగ్గించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని సూచించారు కిషన్‌రెడ్డి.రైతుల్లో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన తీసుకురావాలని కోరారు. అందరూ ఒకేసారి పత్తిని జిన్నింగ్ మిల్స్‌కి తీసుకురావడంతో పంట కొనుగోలు చేయడంలో ఇబ్బంది ఏర్పడుతోందని వివరించారు. ఆన్‌లైన్‌లో ముందస్తుగానే పత్తిని ఏరోజు తీసుకువస్తారనేది రిజిస్టర్ చేసుకుంటే సమస్య ఉండదని చెప్పుకొచ్చారు. సీసీఐ నుంచి నేరుగా రైతుల ఖాతాకు డబ్బు వెళ్తుందని స్పష్టం చేశారు. ఇతర దేశాల్లో కాటన్ రేటు తక్కువగా ఉందని తెలిపారు. ఉపాధి హామీ నిధులని పత్తిలో తేమ తగ్గించేందుకు రైతుల కోసం తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేయాలని సూచించారు. మహారాష్ట్ర అకోలాలో హై డెన్సిటీ ఎలాంటేషన్ ద్వారా ఉత్పత్తి పెరిగి రైతుల ఆదాయం పెరుగుతోందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కూడా ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కిషన్‌రెడ్డి సూచించారు.

## పొన్నం,అడ్లూరి మధ్య వ్యవహారం

(మొదటి పేజీ తరువాయి)

నీ విజ్ఞతకే వదిలేస్తున్నాను అని మంత్రి అడ్లూరి పేర్కొన్నారు. సహచర మంత్రిని, ఎస్సీ సామాజిక వర్గం నేతను ఆ మాట అంటుంటే చూస్తూ ఉంటావా అని మంత్రి వివేక్ వెంకటస్వామిని మంత్రి లక్ష్మణ్ కుమార్ నిలదీశారు. ఇక, మంత్రి పొన్నం ప్రభాకర్– అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎపిసోడ్ పై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ రంగ ప్రవేశం చేశారు. ఇద్దరు మంత్రులకు ఫోన్ చేసి ఇరువురు సంయమనం పాటించాలని చెప్పినట్లు సమాచారం. అడ్లూరిని ఉద్దేశించి పొన్నం కామెంట్స్ చేశారని ప్రచారం.. అడ్లూరిని ఉద్దేశించి మాట్లాడలేదని పొన్నం వివరణ ఇచ్చారు. పొన్నం కామెంట్స్‌ని తప్పు పట్టిన మంత్రి శ్రీధర్ బాబు.. పార్టీకి, ప్రభుత్వానికి ఇది మంచిది కాదంటూ శ్రీధర్ బాబు హితవు పలికారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మనస్పర్థలపై పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ స్పందించారు. ఈ మేరకు మీడియం సమావేశం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మహేష్ గౌడ్ ఫోన్ చేశారు. ఇద్దరు సమన్వయంతో కలిసి పని చేసుకోవాలని మహేష్ గౌడ్ సూచించారు. పొన్నం ప్రభాకర్ లాగా అహంకారంగా మాట్లాడటం తనకురాదని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. మంత్రి వివేక్ లాగా తన దగ్గర డబ్బులు లేవని స్పష్టం చేశారు. తాను మంత్రి కావడం, ఆ సామాజిక వర్గంలో పుట్టడం తన తప్పా.. అని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో సోనియా, రాహుల్, ఖర్గే, మీనాక్షిని కలుస్తానని వివరించారు. తాను కుర్చీలో కూర్చుంటే వివేక్ లేచి వెళ్లిపోతున్నారని చెప్పారు. తాను పక్కన ఉంటే వివేక్ ఓర్చుకోవడం లేదని ఆరోపించారు. ప్రస్తుతం తాను ఆదిలాబాద్ పర్యటనలో ఉన్నట్లు తెలిపారు. హైదరాబాద్‌కు వచ్చిన వెంటనే కాంగ్రెస్ నేతలను కలుస్తానని అడ్లూరి లక్ష్మణ్ స్పష్టం చేశారు. తాను మాదిగ సామాజికవర్గానికి చెందిన వ్యక్తిని కాబట్టే మంత్రి పదవి వచ్చిందని అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. నేను మంత్రి కావడం.. మా సామాజికవర్గంలో పుట్టడం తప్పా? అని ప్రశ్నించారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో విభేదాల నేపథ్యంలో ఆయన స్పందించారు. అయితే మంత్రి అడ్లూరి లక్ష్మణ్ వ్యాఖ్యలపై తాను స్పందించనని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. అడ్లూరి లక్ష్మణ్‌తో విభేదాల నేపథ్యంలో ఆయన స్పందించారు. పీసీసీ అధ్యక్షుడు నాతో మాట్లాడారు.. అదే ఫైనల్. రహ్మత్‌నగర్ భేటీలో ఏం జరిగిందో ఆయనకు వివరించా. అడ్లూరి వ్యాఖ్యలపై నేను స్పందించను. పార్టీ పరంగా మాకు మహేశ్ గౌడ్ ఆదేశాలు శిరోధార్యం అని అన్నారు.

## ఖమ్మం నగరాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దుదాం

- **ప్రజలకు మంత్రి తుమ్మల సూచన**



**హైదరాబాద్,అక్టోబర్ 07(పిసిడబ్ల్యూ న్యూస్):** ఖమ్మం నగరాన్ని అందంగా తీర్చి దిదద్దడంతో పాటు, పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యమని, అందుకు ప్రజలు కూడా సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నగరంలో రోడ్లు, డ్రైనేజీలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం పట్టణం గతంలో చిన్న పంచాయతీగా ఉండేది, కేవలం 4 వేల జనాభా మాత్రమే ఉండేవాళ్లు అన్నారు. ఇక, మీ డివిజన్లను మీరే పరిశుభ్రంగా ఉంచుకోవాలి, డివిజన్ కు కావలసిన మౌలిక సదుపాయాలు కమిషనర్ అభిషేక్ అగస్త్యను సంప్రదించండి అని సూచించారు. మన కార్పొరేషన్ ను చూసి ఇతర ప్రాంతాలు నేర్చుకునేలా ఉండాలి అన్నారు. నగరం ప్రశాంతమైన వాతావరణం ఉండాలి, కక్ష్యలకు, కార్పణ్యాలకు దూరంగా ఉండాలని మంత్రి తుమ్మల కోరారు. అయితే, ఉన్నత మైన చదువులు చదివితే ఆ కుటుంబం పేదరికాన్ని వీడుతుంది అని మంత్రి నాగేశ్వరరావు తెలిపారు. నగర వాసులకు హైదరాబాద్, అమెరికా కంటే మంచి చదువు ఖమ్మం నగరానికి వస్తుంది అని భరోసా ఇచ్చారు. పోలీసులకు సూచించా పార్టీల పరంగా పోలీసులు ఎవరి పైనా కేసులు పెట్టొద్దని.. అలాగే, రోడ్ల వెడల్పు కోసం నాయకుల ఇండ్ల అయినా కొంత తీసుకోక తప్పదు అన్నారు. బైపాస్ రోడ్డు వేసినప్పుడు నన్ను తిట్టుకున్నారు, ఇప్పుడు బైపాస్ రోడ్డు కూడా జామ్ అవుతుంది.. ఇంకా రెండు మూడు వందల కోట్ల రూపాయలు సీఎం రేవంత్ రెడ్డినీ అడిగి తీసుకుని వస్తాను.. గుడిసెల్లో బ్రతికే పేదలకు ఇళ్లు ఇచ్చే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. పేదలకు మంచి చేసే విధంగా రాజకీయం ఉండాలి, ఇబ్బంది పెట్టే విధంగా ఉండకూడదని తుమ్మల వెల్లడించారు.

## ఆర్టీసీ ఛార్జీల పెంపు దారుణం

**- ప్రజలపై భారం మోపడమేనన్న కెటిఆర్**

**హైదరాబాద్,అక్టోబర్ 07(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో ఆర్టీసీ బస్సు చార్జీల పెంపుపై రాజకీయ వాతావరణం వేడెక్కింది. ప్రభుత్వ నిర్ణయంపై బీఆర్ఎస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఈ నిర్ణయాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ప్రజల ఆర్థిక స్థితిని పట్టించుకోకుండా ప్రభుత్వం చార్జీలు పెంచడం అన్యాయం అని ఆయన విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అనే పేరుతో ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోందని, కానీ అదే సమయంలో పురుషులు, విద్యార్థులపై అదనపు భారాన్ని మోపుతోందని కేటీఆర్ మండిపడ్డారు. ఇంట్లో ఒక మహిళ ఉచితంగా ప్రయాణం చేస్తే, కుటుంబంలోని మిగిలిన సభ్యులందరికీ రెండింతలు చార్జీలు కట్టాల్సి వస్తోంది. దీంతో ఒక కుటుంబానికి నెలకు కనీసం ఇరవై రూపాయల వరకు అదనపు భారం పడుతోంది. ఈ విషయం ఇప్పుడు ప్రతి తెలంగాణ కుటుంబానికీ అర్థమైందని ఆయన అన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అనే పథకం ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతో ప్రారంభించినట్టు ప్రభుత్వం చెబుతుందేమో కానీ, వాస్తవానికి ఇది ఆర్థిక సమతుల్యతను దెబ్బతీసే నిర్ణయమని వ్యాఖ్యానించారు. ఆర్టీసీ ఇప్పటికే ఆర్థికంగా కష్టాల్లో ఉన్న సమయంలో ఈ విధంగా వసూళ్లను పెంచడం ప్రజలపై నేరుగా భారం మోపడం అవుతుందని ఆయన అన్నారు. ఆర్టీసీని బలోపేతం చేయాలనే ఉద్దేశం ఉన్నా, అది ప్రజల వెన్నుపైన భారం మోపడం ద్వారా సాధ్యం కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం తన ఆర్థిక లోటును పూడ్చుకునేందుకు ప్రయాణికులను బలితీసుకుంటోందని ఆయన ఆరోపించారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకోవడం మానేసి, ప్రచారపరమైన పథకాల పేరుతో బడ్జెట్ నష్టాన్ని నింపే ప్రయత్నం చేస్తున్నారు. ఇది ప్రజలతో మోసం చేయడమేనని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ నాయకులు కూడా ఈ అంశంపై ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తూ, చార్జీల పెంపును తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల జీవన వ్యయాలు ఇప్పటికే పెరిగిపోయాయని, ఇలాంటి చర్యలు సాధారణ కుటుంబాలపై మరింత భారం మోపుతాయని వారు పేర్కొన్నారు. కేటీఆర్ వ్యాఖ్యలతో ఆర్టీసీ చార్జీల పెంపు అంశం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన చర్చావిషయంగా మారింది.



## పిసి ఘోష్ కమిషన్‌పై విచారణ

- **12వ తేదీకి వాయిదా వేసిన హైకోర్టు**



**హైదరాబాద్,అక్టోబర్ 07(పిసిడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను ఆధారంగా చేసుకొని చర్యలు తీసుకోవద్దని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు, మాజీ మంత్రి హరీశ్ రావు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను తెలంగాణ హైకోర్టు వచ్చే నెల 12వ తేదీకి వాయిదా వేసింది. ఈ సందర్భంగా హైకోర్టు ఇప్పటికే ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కమిషన్ నివేదిక ఆధారంగా ప్రభుత్వం చర్యలు చేపట్టకూడదని కేసీఆర్, హరీశ్ తమ పిటిషన్లలో వాదించారు. ఆ నివేదికను పూర్తిగా రాజకీయ ఉద్దేశ్యాలతో రూపొందించారని, దాని ఆధారంగా చర్యలు తీసుకోవడం చట్టపరంగా సరైంది కాదని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో హైకోర్టు తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు కమిషన్ రిపోర్ట్ ఆధారంగా ఎటువంటి చర్యలు తీసుకోరాదని స్పష్టంగా ఆదేశించింది. కమిషన్ తరపున లాయర్ నిరంజన్ రెడ్డి ఈ విచారణ సందర్భంగా కౌంటర్ అఫిడవిట్ సమర్పించకపోవడంపై క్షమాపణలు కోరారు. కొన్ని వివరాలు సేకరించడంలో ఆలస్యం జరిగిందని, త్వరలోనే సమగ్రమైన కౌంటర్ సమర్పిస్తామని కోర్టుకు తెలిపారు. హైకోర్టు ఆయన వివరణను అంగీకరించి, తదుపరి విచారణ తేదీని నిర్ణయించింది. ఇక ఇదే కేసులో మాజీ ముఖ్య కార్యదర్శి శైలేంద్ర కుమార్ జోషి, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ దాఖలు చేసిన పిటిషన్లపై కూడా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను పొడిగించింది. కమిషన్ నివేదికలో తమ పేర్లు ప్రస్తావించబడిన నేపథ్యంలో ప్రభుత్వం తమపై చర్యలు తీసుకోకుండా ఉండాలని వారు కోర్టును ఆశ్రయించారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే పీసీ ఘోష్ కమిషన్ నివేదికను సీబీఐకి పంపిన విషయం తెలిసిందే. అయితే హైకోర్టు, ఆ నివేదిక ఆధారంగా నేరుగా చర్యలు చేపట్టకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. సీబీఐ తన స్వతంత్ర విచారణను చట్టపరమైన విధానాల ప్రకారం కొనసాగించవచ్చని పేర్కొంది. ఈ కేసుకు సంబంధించిన తదుపరి విచారణ వచ్చే నెల 12న జరగనుంది. అప్పటి వరకు కమిషన్ నివేదిక ఆధారంగా మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ సీఎస్ జోషి, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్‌లపై ఎటువంటి చర్యలు తీసుకోరాదని హైకోర్టు స్పష్టం చేసింది.

# అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవు

**• ములుగు జిల్లా**

**అదనపు కలెక్టర్ మహేందర్ జి**



**ములుగు జిల్లా, అక్టోబర్ 07(పిసిడబ్ల్యూ న్యూస్):** తాడ్వాయి మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రస్తుత ఏడాది ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సక్రమంగా నిర్వహించాలని అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తెలిపారు మంగళవారం తాడ్వాయి రైతు వేదికలో జిల్లా అదనపు కలెక్టర్ సి. హెచ్ మహేందర్ జీ తాడ్వాయి గోవిందరావుపేట మండలాల పరిధిలోని వివిధ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు నిర్వహించిన శిక్షణ అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్లో ముందస్తు ప్రణాళిక ప్రకారం జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల ఏర్పాటు నిర్వహణ సంబంధిత అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు రైతులందరూ టార్పాలిన్ కవర్లు ఎక్కువగా ఉంచుకోవాలన్నారు ఐకెపి సమ భావన సంఘాల సభ్యులు ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలు తదితర సంస్థల ద్వారా జిల్లాలో సుమారు 175 కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ అందుకోసం జిల్లా స్థాయి దాన్యం కొనుగోళ్ల కేంద్రాల కమిటీ ద్వారా ప్రభుత్వం సూచించిన ప్రకారం ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు ధాన్యం సేకరణ వివరాలను వ్యవసాయ శాఖ ద్వార స్వీకరించి కేంద్రాలకు వచ్చే దాన్యం పూర్తి వివరాలు డాటా ఎంట్రీ లో పొందుపరచాలన్నారు కొనుగోలు రవాణా డ్రై మిషన్ ప్యాడి క్లీనర్స్ వేయింగ్ మిషన్స్ మ్యాచ్చర్స్ ఆటోమేటిక్ జాలి మిషన్లు ముందస్తుగా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు కేంద్రాలలో గన్ని సంచులు అవసరానికి అనుగుణంగా ముందస్తుగా సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు ధాన్యం కొనుగోలు సెంటర్లో కనీస వసతులైన మంచినీరు టెంట్ ఫస్ట్ ఎయిడ్ కిట్స్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు ప్యాడి సెంటర్లను శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు ట్యాబ్ ఎంట్రీ ప్రతిరోజు చేయాలన్నారు కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు పంపే విధంగా ప్రణాళిక ప్రకారం లారీలను హమాలీలను సిద్ధంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని కొనుగోళ్లకు సంబంధించి దాన్యం డబ్బుల ను రైతుల ఖాతాలలో వెంటనే జమ అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని కేంద్రాలలో నిబంధనల ప్రకారం అన్ని సౌకర్యాలు కల్పించడం కోసం అన్ని శాఖల సమన్వయంతో ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని ఆయన తెలిపారు ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు జిల్లా పౌర సరఫరాల అధికారి షా ఫైజల్ హుస్సేని సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ రాం పతి జిల్లా సహకార అధికారి సర్ధార్ సింగ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

---

## స్థానిక ఎన్నికలలో గెలిపే లక్ష్యంగా కార్యకర్తలు

# సమిష్టిగా పనిచేయాలి...





**కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి**

**ప్రతి అభ్యర్థి విజయం కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలి...**

**రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మహిళామణులు పాత్ర కీలకం అని సూచించారు...**

**బిఆర్ఎస్ పార్టీ అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలన్నారు...**

**ములుగు జిల్లా, అక్టోబర్ 07(పిసిడబ్ల్యూ న్యూస్):** మంత్రి ధనసరి అనసూయ సీతక్క గారి ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారి సూచనల మేరకు ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల అధ్యక్షుడు ఎండీ అప్సర్ పాషా మరియు మండల ఇంచార్జి జాడి రాంబాబు గార్ల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి గారు ముఖ్య అతిథులుగా విచ్చేసినారు. ఈ సందర్భంగా ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి గారు మాట్లాడుతూ...రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క గారి నాయకత్వంలో ఇప్పటికే రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని, వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్యత నాయకులు, కార్యకర్తలదేనన్నారు బీఆర్ఎస్ నేతలు పదేండ్లలో రాష్ట్రంలో ఆర్థిక, పాలన వ్యవస్థలను విధ్వంసం చేశారని, వాటిని ప్రణాళిక ప్రకారం సరిచేసుకుంటూ ప్రజా ప్రభుత్వం ముందుకెళుందని చెప్పారు. రాష్ట్రంలోని రైతులు, మహిళలు, యువత కోసం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాయని తెలిపారు. బీసీలకు సామాజిక న్యాయం అందించాలనే తపనతో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని చెప్పారు. ప్రజల కోసం నిలబడిన కాంగ్రెస్ పార్టీని అని ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడెకరాల భూమి వంటి హామీలు అమలు చేయలేదని గుర్తు చేశారు. రుణమాఫీని పదేండ్లలో పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీలు, సర్పంచులు, జడ్పీటీసీలుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్ళవలసిన అవసరం ప్రతి ఒక్క కార్యకర్త పై ఉందన్నారు. రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసి, ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దక్కిందన్నారు. పేద కుటుంబాలకు 200 యూనిట్లు ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే అన్నారు. రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం ఇచ్చి ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి సీతక్క అని రేగా కళ్యాణి గారు అన్నారు. ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు,పత్రిక సోదరులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు అందరూ పాల్గొన్నారు

---

# గిరిపుత్రుల చైతన్యానికి ప్రతిరూపం...
# అడవి బిడ్డల హక్కుల కోసం పరితపించిన పోరాట యోధుడు కొమరం భీమ్ వర్ధంతి

**• విగ్రహానికి పూలమాల వేసి ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించిన ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి • స్వయం పాలన కోసం పోరాడిన తెలంగాణ ముద్దు బిడ్డ జల్, జమీన్, జంగల్ నినాదంతో గిరిజనుల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి హైదరాబాద్ విముక్తి కోసం నిజాం రాజులను ఎదురించిన ధైర్యశాలి కొమురం భీమ్... • ఆదివాసీల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసి, అమరుడైన గిరిజన ఆరాధ్య దైవం శ్రీ కొమరం భీమ్...**



ములుగు జిల్లా, మంత్రి సీతక్క గారి ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారి సూచనల మేరకు ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో కొమరం భీం వర్ధంతి సందర్భంగా నిర్వహించిన వేడుకలకు హాజరై ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి గారు మాట్లాడుతూ.. కొమరం భీమ్ ఇండియాలోని హైదరాబాద్ రాష్ట్రంలో గోండ్ తెగలకు చెందిన విప్లవ నాయకుడు. భీమ్,ఇతర గోండ్ నాయకులతో కలిసి,1930లలో రాచరిక రాష్ట్ర తూర్పు భాగంలో హైదరాబాద్ భూస్వామ్య నిజాంలకు వ్యతిరేకంగా సుదీర్ఘమైన తక్కువ తీవ్రత గల తిరుగుబాటుకు నాయకత్వం వహించాడు, ఇది 1946 తెలంగాణ తిరుగుబాటు ముగింపుకు దోహదపడింది. 1940లో సాయుధ పోలీసుల చేతిలో ఆయన హత్యకు గురయ్యారు, తరువాత తిరుగుబాటుకు చిహ్నంగా ఆయనను చిత్రీకరించారు మరియు ఆదివాసీ మరియు తెలుగు జానపద కథలలో ఆయనను కీర్తించారు. గోండ్ సంస్కృతిలో భీమ్ ఒక కలంలాగా పూజించబడ్డాడు మరియు జల్, జంగల్, జమీన్ నీరు, అడవి, భూమి అనే నినాదాన్ని సృష్టించినందుకు ఆయన ఘనత పొందారు , ఇది ఆక్రమణ మరియు దోపిడీకి వ్యతిరేకంగా ఒక భావాన్ని సూచిస్తుంది, దీనిని ఆదివాసీ ఉద్యమాలు చర్యకు పిలుపుగా స్వీకరించాయి. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమం యొక్క ప్రారంభ భాగంలో కూడా ఆయనకు ప్రత్యేక భాగం ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలం సంతోష్,పోడెం బాబు,కోరం సమ్మయ్య, గుండ్ల పాపారావు, వాసం శేఖర్, పీరిల సురేష్, సంద్ర శేఖర్, ఆలం సీతారామయ్య, పోడెం నర్సింగరావు, గొంది నర్సింగరావు, ఆలం చిన్నన్న, ఆలం చిరంజీవి, కావిరి రాంబాబు, పంకిడి నరేష్, నల్లాబోయిన కోటయ్య, పోడెం శోభన్ బాబు, కోరగట్ల నాగేష్, పెద్దల లక్ష్మీనారాయణ, ఆలం జంపయ్య, కోరం సంపత్,తడికల మధుకర్, మంగళారం సత్యం, రాజేందర్, పూజారి సత్యనారాయణ, సుధాకర్, మల్లికార్జున్, ఆకుతోట సత్యనారాయణ, తడికెల రాజు, బాల సమ్మయ్య, ఇంచెర్ల ముత్తయ్య, వాసంపెల్లి రాంబాబు, పాపారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండీ అప్సర్ పాషా, మండల ఇంచార్జి జాడి రాంబాబు, కాంగ్రెస్ శ్రేణులు మరియు రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ ఆదివాసి సంఘాల నాయకులు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

---

## కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరించాలి..

**• స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి...**

**• బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**



**తాడ్వాయి,అక్టోబర్ 07(పిసిడబ్ల్యూ న్యూస్):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగరవెయ్యాలని పిలుపునిచ్చారు. తెలంగాణ తొలి ముఖ్య మంత్రిగా అభివృద్ధి,సంక్షేమ పథకాలు ఆమలు చేసిన కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. స్థానిక ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించే బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే గుణపాఠం చెప్తారని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.... త్వరలో జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేసి పార్టీ నిర్ణయించనున్న జడ్పిటిసిలు, సర్పంచులు,ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించి, కెసిఆర్ కేటీఆర్ గారికి బహుమతిగా ఇవ్వాలని కోరడం జరిగింది.

## ఘనంగా తాడ్వాయిలో కొమురం భీం గారి 85వ వర్ధంతి వేడుకలు.....



**తాడ్వాయి,అక్టోబర్ 07(పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలో ఆదివాసీల ఆత్మగౌరవానికి నిలువెత్తు రూపం అడవి బిడ్డల హక్కులకై పోరు చేసిన ఉద్యమ కెరటం , గిరిజనుల ఆరాధ్య దైవం కొమరం భీం గారి వర్ధంతి సందర్భంగా కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించ డం జరిగింది. ఈ కార్యక్రమంలో సమ్మక్క పూజారి సిద్ధబోయిన స్వామి , తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర , ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల రవి , మండల అధ్యక్షుడు మోకాళ్ళ వెంకటేష్ , జిల్లా అధ్యక్షులు పాయం కోటేశ్వరరావు , సురేందర్ , చంద మహేష్ , వంక నరేష్ , ఇర్ప స్వామి , ఉదయ్ , బంగారి అజయ్ , గౌరబోయిన మోహన్ రావు , ఆదివాసీ విద్యార్థి సంఘం నాయకులు ఆదివాసీ ప్రజలు తుడుందెబ్బ నాయకులు పాల్గొన్నారు.

## ఏ.టి.సి. నైపుణ్య కోర్సులను యువత సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్...





**వాజేడు అక్టోబర్ 7(పిసిడబ్ల్యూ న్యూస్):** ఏ.టి.సి నైపుణ్య కోర్సులను యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఏటూరు నాగారం, వాజేడు మండలాలలోని, ప్రభుత్వ ఆర్.ఐ.టి.ఐ , ఎ.టి.సి కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా క్యాంపస్‌లను పరిశీలించి, సిబ్బందితో, శిక్షణార్థులతో మాట్లాడి, శిక్షణా కార్యక్రమాల పురోగతి, సదుపాయాలు, ఏటీసీ పనుల స్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఏటీసీ కోసం వచ్చిన మెషినరీ, ఫర్నిచర్, కంప్లీట్ కావలసిన పెండింగ్ పనులు, రిక్రూట్మెంట్ అయిన ట్రైనర్స్ గురించి వివరాలు అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులకు అన్నివసతులు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ నాణ్యత, వృత్తి విద్యా సదుపాయాల విస్తరణ, విద్యార్థుల ప్రాక్టికల్ నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. విద్యార్థుల శిక్షణా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా శిక్షణా విధానాలను నవీకరించాలని అధికారులను ఇన్‌స్ట్రక్టర్లను సూచించారు. ప్రస్తుత ఏ.టి.సి సెంటర్ ద్వారా అందించే నైపుణ్య శిక్షణ చాలా ప్రాముఖ్యమైందని అన్నారు. తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చే దిశగా పిల్లలు బాగా చదువుకొని మన జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ సందర్శనతో సంస్థలలో సిబ్బంది విద్యార్థుల్లో ఉత్తేజం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ప్రిన్సిపాల్ ఎస్.జగన్మోహన్ రెడ్డి, వాజేడు ప్రిన్సిపాల్ శేఖర్, ఎం పి డి ఓ లు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, ఇన్‌స్ట్రక్టర్లు, విద్యార్థులు, పాల్గొన్నారు

## ప్రభుత్వ అడ్వాన్స్డ్ టెక్నాలజీ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్, అక్టోబర్. 07(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ అనిల్ కుమార్ తో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏటీసీలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు, పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అమలు అవుతున్న వివిధ కోర్సుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏటీసీలో ఉన్న అధునాతన మిషనరీ గురించి వివరాలను సంబందిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్శనలో కలెక్టర్ వెంట మహబూబాబాద్ తహసిల్దార్ రాజేశ్వర్, ఏటిసి ప్రిన్సిపల్ ఎన్. బాబు ఏటిసి ఇంచార్జ్ ఉప్పలయ్య, రాజేశ్వర్ మరియు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో జరగనున్న అంతర్జాతీయ సదస్సుకు గోవిందు కిరణ్‌కి ఆహ్వానం, సత్కారం



**వాజేడు,అక్టోబర్ 7(పిసిడబ్ల్యూ న్యూస్):** స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో అక్టోబర్ 8న దుబాయిలో జరగనున్న అంతర్జాతీయ సదస్సుకుహాజరు కావాలని హైదరాబాద్ బ్రాంచ్ కి చెందిన గోవిందు కిరణ్ కి ఆహ్వానం అందింది. స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ లో అత్యుత్తమ బిజినెస్ మరియు కస్టమర్స్ కు మంచి సర్వీస్ ఇచ్చినందుకు గోవిందు కిరణ్ కి ఈ అవకాశం లభించినట్లు సీనియర్ సేల్స్ మేనేజర్ వెంకట్ రెడ్డి తెలిపారు. ఆయన్ను బ్రాంచ్ మేనేజర్ ఆదిల్, రీజినల్ మేనేజర్ యుగంధర్ మరియు బ్రాంచ్ అధికారులు, సిబ్బంది అభినందించారు.

## వాసవి క్లబ్ కపుల్స్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో కొండగట్టు ఆంజనేయ స్వామి గిరి ప్రదర్శన



**గంగాధర అక్టోబర్ 7(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా మల్యాల మండలం కరీంనగర్ పట్టణంలోని జై శ్రీ రామ్ కొండగట్టు పౌర్ణమి గిరి ప్రదీక్షణ సురేశ్ ఆత్మారం గురుస్వామి ఆద్వ ర్యయంలో పౌర్ణమి సందర్భముగా మంగళ వారం పవిత్ర దినమున 300 మంది భక్తులచే శ్రీ రామ జయరామ బజనలచే అంగా రంగ వైభవముగ బజనలాచే దిగ్విజయముగ పూర్తిచేయడం జరిగింది ఈ కార్యక్రమములో వాసవి క్లబ్ కాపుల్స్ అధ్యక్షుడు జిల్లా జగదీష్.గణే నగర్ ఆర్య వైశ్య అభ్యుదయ సంఘం అధ్యక్షులు కొలిపాక శ్రీనువాస్ పట్టణ సంఘం ట్రెజరర్ సుద్దాల వెంకటేష్ బోడ్లా శ్రీకిషన్ బాలాజీ సంతోష్. పైడ శ్రీనివాస్. యోగా సభ్యులు కరీం నగర్ ఆర్య వైశ్య మహిళలు భక్తులు పాలుగొన్నారు.

## ములుగు జిల్లా మంగపేట మండలం రామాయణ ఇతి హాస రచయిత వాల్మీకి జయంతి



**మంగపేట,అక్టోబర్ 7(పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ క్రాంతిమంగపేట మండలం కత్తిగూడెం గ్రామంలో పవిత్ర రామాయణ ఇతిహాస రచయిత, మహర్షి వాల్మీకి జ యంతిని వాల్మీకి బోయ సంఘం ఆధ్వ ర్యంలో ఘనంగా ని ర్వహించారు.వాల్మీకి బోయ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. మురికి నరసింహ రావు,మండల సత్యం,మండల సంతోష్,బేర్గ శివాజి,చాగల బాలు,భూకలా నగేష్,మండల నర్సయ్య,పలి శెట్టి సర్వేష్,మండల సాంబశివ రావు,మండల కిషోర్,బోగా శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# చీఫ్ జస్టిస్ గవాయ్‌పై మతోన్మాదుల దాడిని తీవ్రంగా విచారిస్తూ ఇలాంటి మతోన్మాధులను విచారణ జరిపి ఉరి తీయాలి

- **జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య**

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 7(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ రాజ్యాంగ బద్ధమైన న్యాయవాద వృత్తిలో ఉన్న ఒక లాయర్ దేశ అత్యున్నత న్యాయ వ్యవస్థకు భంగం కలిగే విధంగా భారతదేశ ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న సీజెఐ గవాయ్ పై షూ తో దాడికి ప్రయత్నించడం భారత ప్రభుత్వానికే సిగ్గుచేటని అతనిపై దేశద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని మేడి అంజయ్య మాట్లాడుతూ బిజెపి పాలిత రాష్ట్రాలలో ఉన్మాదాన్ని నెత్తికెక్కించుకున్న మతోన్మాదులు, దళితులపై అనేక రకాలుగా అఘాయిత్యాలకు పాల్పడమే కాకుండా,వారిపై దాడులకు పాల్పడుతున్నారని అన్నారు.భారత రాజ్యాంగం మీద,మహనీయులు అంబేద్కర్ గారి మీద చిల్లర ప్రజలను నెత్తికెక్కించుకున్నావని అంటూ ప్రధాన న్యాయ మూర్తిని ఉద్దేశించి మాట్లాడటం చూస్తుంటే ఆ లాయర్ ఎంత ఉన్మాది గా మారాడో తెలుస్తుందని అన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం లో ఉన్న న్యాయ శాఖ మంత్రి కేంద్ర హోమ్ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలి అని డిమాండ్ చేసినారు..డిమాండ్ చేస్తూ ప్రజా స్వామ్య భారత దేశం లో ఇక ముందు ఇలాంటి సంఘటనలు జరగవద్దు అంటే బాధితుడిని వాడి వెనుక ఉన్న కుట్ర దారులను విచారణ జరిపి కఠినంగా ఈ విషయం పై వెంటనే భారత ప్రధాని స్పందించాలని డిమాండ్ చేసినాడు ప్రధానన్యాయ మూర్తిపై దాడికి పాల్పడిన ఆ లాయర్ ను న్యాయవాద వృత్తి నుండి శాశ్వతంగా తొలగించాలని,దేశ ద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్ట్ ప్రధానన్యాయ మూర్తిగారి పై దాడిచేయడం అంటే,దేశ న్యాయ వ్యవస్థ పై, ఈ దేశ రాజ్యాంగం పై దాడి చేసినట్లే అని అన్నారు. ఈ సంఘటన దేశంలోని దళితుల మనోభావాలను దెబ్బతీసినట్టుగా ఎంత గానో గాయ పరుస్తుంది అని అన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే దళితుల మనో భావాలను కాపాడాలి అని డిమాండ్ చేశారు



## సిజెఐపై దాడికి నిరసనగా రిలే నిరహార దీక్ష...



**కరీంనగర్,అక్టోబర్07(పీసీడబ్ల్యూ న్యూస్):** భారత సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై సోమవారం జరిగిన దాడిని కరీంనగర్ బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిచారు. మంగళవారం కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి లు లింగంపల్లి నాగరాజు, కందుల అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి, కోర్టు ఆవరణలో నిరసనలు తెలిపినారు. జిల్లా కోర్టు నుండి ర్యాలీ గా డా" బి ఆర్ అంబేద్కర్ చౌరస్తా కు వెళ్ళి విగ్రహానికి వినతి పత్రం ఇచ్చారు. అనంతరం జిల్లా కోర్టు గేట్ బయట టెంట్ లో ఒక్క రోజు నిరహార దీక్షలు చేశారు. ఈ సందర్భంగా అద్యక్షులు నాగరాజు మాట్లాడుతూ భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై జరిగిన అమానుష దాడి ఒక వ్యక్తిపై జరిగినదే కాకుండా, ఇది మొత్తం న్యాయవ్యవస్థపై, న్యాయ స్వాతంత్ర పై రాజ్యాంగ విలువలపై జరిగిన హీనమైన, హేయమైన దాడి అని భావిస్తున్నాము.ఈ దుశ్చర్య న్యాయ వృత్తి గౌరవాన్ని దెబ్బతీయడానికి, న్యాయస్వాతంత్ర్యాన్ని క్షీణింపజేయడానికి చేసిన ఒక కుట్రగా భావిస్తున్నాము." న్యాయవ్యవస్థ ను, న్యాయవాద వృత్తిని కాపాడటంలో బాగంగా, ఈ ఘటనను న్యాయవాదులే కాకుండా, అన్ని వర్గాల వారు ఏకతాటిపై నిలబడి, ఐక్యంగా ఖండించాలి.భారత న్యాయవ్యవస్థ గౌరవం, గంభీరతకు భంగం కలిగించే ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. న్యాయస్థానాలు అనేవి, న్యాయం, శాంతి, సంస్కారాల నిలయాలుగా ఉండాలి – అసహనం, ఆవేశం, అశాంతులకు ఎట్టి పరిస్థితుల్లో చోటు దక్కకూడదన్నారు. పలువురు సీనియర్ న్యాయవాదులు మాట్లాడారు. ఈ నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్, మహిళ న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దళిత మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కి పొన్నం భాహిరంగ క్షేమాపణ చెప్పాలి...






**జమ్మికుంట,అక్టోబర్7(పీసీడబ్ల్యూ న్యూస్):**నిన్న ఒక మీడియా సమావేశంలో సహచర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ని మర్యాద లేకుండా దున్నపోతు అని దూర్భాలడటం ఇది రాష్ట్ర వ్యాప్తంగా దళిత జాతిని అవమాన పరిచినట్టే ఒక సహచర మంత్రి పై ఇలా మాట్లాటం సిగ్గుచేటు వెంటనే బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మా దళిత మంత్రి అయిన అడ్లూరి లక్ష్మణ్ కి బహిరంగ క్షేమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ రేపు ఉదయం 10:00గంటలకు జమ్మికుంట గాంధీ చౌరస్తాలో నిర్వహించే నిరసన కార్యక్రమం కోసం జమ్మికుంట పట్టణ CIని పర్మిషన్ కోరడం జరిగింది హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రతి దళిత నాయకులు పార్టీలకు అతీతంగా అందరు పాల్గొని నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలనీ కోరుతున్నాం ఈ కార్యక్రమంలో దళిత నాయకులు మోలుగు దిలీప్ మంద రాజేష్ గాజుల భాస్కర్ పాతకాల రమేష్ కోలుగూరి నరేష్ ఎల్కపల్లి నాని బండారి ప్రశంత్ జక్కె ప్రేమ్ ఎర్ర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## క్షత్రియ సమాజ్ భవాని మందిరంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే చింత తనయుడు





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి నియోజకవర్గం హాట్కర్ పేట్ సదాశివపేటలో భవసార్ క్షత్రియ సమాజ్ భవాని మంది రంలో అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన, హారతి,తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. నిర్వాహకులు చింత సాయినాథ్‌ని శాలువాతో సన్మానిం చారు. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ చింత గోపాల్, PACS చైర్మన్ రత్నాకర్ రెడ్డి, ముద్ద నాగు, శ్రీధర్ రెడ్డి, ఖలీం పటేల్, ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

## పోతిరెడ్డిపేటలో పోచమ్మ తల్లి దేవత పంచమ వార్షికోత్సవం: వైభవంగా చండీయాగం, కుంకుమ పూజ



**హుజురాబాద్,అక్టోబర్07(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ మండలం, పోతిరెడ్డిపేట గ్రామంలో కొలువైన పోచమ్మ తల్లి దేవత ప్రతిష్టాపన పంచమ వార్షికోత్సవం మంగళవారం రోజున అత్యంత భక్తిశ్రద్ధల మధ్య, అంగరంగ వైభవంగా జరిగింది. ఈ పుణ్యకార్యక్రమంలో భాగంగా మాజీ సర్పంచ్ తాటికొండ పుల్లాచారి ఆధ్వర్యంలో, ఆలయ కమిటీ సభ్యులు మరియు వేద పండితుల సమక్షంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఉదయం నుండే ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఆలయ కమిటీ వారు నిష్ఠతో చండీయాగం మరియు కుంకుమ పూజ వంటి వేదోక్తంగా కార్యక్రమాలను నిర్వహించారు. వేద బ్రాహ్మణులు మంత్రోచ్చారణల మధ్య యాగం నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ వార్షికోత్సవ వేడుకలకు మాజీ ఎంపీటీసీ మంతెన శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు, బంధువులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారి భజనలు, కోలాటాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. విశేష సంఖ్యలో హాజరైన భక్తులకు ఆలయ కమిటీ వారు తీర్థప్రసాదాలు, అన్నదానం పంపిణీ చేశారు.మాజీ సర్పంచ్ పుల్లాచారి చొరవ, ఆలయ కమిటీ సభ్యుల నిరంతర కృషి, గ్రామ ప్రజల సహకారంతో పోచమ్మ తల్లి దేవత పంచమ వార్షికోత్సవం దిగ్విజయంగా, భక్తి భావంతో జరిగింది.

# గొప్ప ఆధ్యాత్మిక వేత్త దత్తయ్య...

- **మాజీ ఎంపీ కెప్టెన్ వి లక్ష్మీకాంతరావు**
- **దత్తయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ కెప్టెన్**



**హుజురాబాద్,అక్టోబర్7(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ పట్టణంలో ఇటీవల శివైక్యం చెందిన ప్రముఖ వేదపండితులు, పురోహితులు బ్రహ్మశ్రీ అవధానుల దత్తాత్రేయ శర్మ (దత్తయ్య) గొప్ప ఆధ్యాతికవేత్త అని, అయన ఈ ప్రాంత ప్రజల్లో ఆధ్యాత్మికతను, దైవత్వాన్ని, భక్తి భావాన్ని, సేవాతత్పరతను పెంచారని మాజీ ఎంపీ కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు అన్నారు. దత్తయ్య కుటుంబాన్ని మాజీ రాజ్యసభ సభ సభ్యులు కెప్టెన్ వి లక్ష్మీకాంతరావుతో పాటు మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పేరాల గోపాల రావు, వావిలాల ఖాదీ బోర్డు డైరెక్టర్ కటంగూరి రాంచంద్రారెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు తుమ్మల శ్రీరామ్ రెడ్డి పరామర్శించారు. దత్తయ్య కుమారునితో పాటు కుమార్తెలు, కుటుంబసభ్యులు, బంధువులను పరామర్శించారు. ఈ సందర్బంగా కెప్టెన్ మాట్లాడుతూ, దత్తయ్యతో తమ కుటుంబానికి ప్రత్యేక అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. అయన రానిదే తాము ఏ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించేవారం కాదన్నారు. తమ ఇంట్లో కార్యక్రమాలతో పాటు సింగాపురం వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో అయన ఆధ్వర్యంలోనే బ్రహ్మోత్సవాలు నిర్వహించేవారమని గుర్తు చేసుకున్నారు. దత్తయ్య అంటే హుజురాబాద్ ప్రాంత ప్రజలకు ఎంతో అభిమానం, గౌరవం, సెంటిమెంట్ అని అన్నారు. అయన వేదస్వరం గొప్పదని, అయన వేదపఠనం గొప్ప అనుభూతిని కలిగించేదని అన్నారు. దత్తయ్య ఇక లేరన్న వార్త నమ్మలేకుండా ఉందన్నారు. ఆయన హుజురాబాద్ ప్రజల, వ్యాపారుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని, అయన ఆశీస్సులు అందరిపై ఎల్లవేళలా ఉంటాయని, అయన వేదపఠనం ఇప్పటికి వింటున్న ఆలాపన కలుగుతోందని అన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం

**ఫీజులు విడుదల చేయకపోతే చదువులు కొనసాగేదెలా..?**

**పేద విద్యార్థులపై వివక్ష చూపిన ప్రభుత్వాలు మునగడ సాధించలేదు**

**స్కూల్స్ బిల్లులను చెల్లించకపోతే ఆందోళన తప్పదు**

**ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ**




**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ విద్యార్థులకు బిల్లులు చెల్లించకుండా విద్యార్థులను విద్యకు దూరం చేస్తూ వారిపట్ల వివక్షత చూపుతుందని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఖమ్మం గిరిప్రసాద్ భవన్లో ముఖ్య కార్యకర్త సమావేశంలో ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ... గత 35 సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం ద్వారా నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నది. కానీ గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం విద్యార్థులకు అందించాల్సిన ఫీజ్ రీయంబర్స్మెంట్ బకాయిలను చెల్లించకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు మూసివేతకు సిద్ధపడుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. సుమారుగా రాష్ట్రవ్యాప్తంగా 200 బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఉన్నాయని ఆ స్కూల్స్ లో సోషల్ వెల్ఫేర్ విద్యార్థులు ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు 23,000 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థులు మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు 7000 మంది విద్యార్థుల విద్యను అభ్యసిస్తుంటే కనీసం రాష్ట్ర ప్రభుత్వం 2023-24, 25-26 విద్యా సంవత్సరం గాను సుమారుగా 180 కోట్లు బకాయిలు పెండింగ్ ఉండడంతో ప్రభుత్వం రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ యాజమాన్యాలు ప్రభుత్వం ఫీజులు చెల్లించే వరకు విద్యార్థులను పాఠశాలలకు రావద్దని హుకుం జారీ చేశాయని దీంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలకు నిధులు ఉంటాయి గాని ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులు చదువుకునే బెస్ట్ అవైలబుల్స్ స్కూల్ కి నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర ఖజానా లేదని చెప్పడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా పేద విద్యార్థులు బెస్ట్ అవైలబుల్ ద్వారా ప్రతి ఏటా 3,500 మంది పేద విద్యార్థులకు విద్యను అందిస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ని తక్షణమే విడుదల చేయకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు మాగం లోకేష్, జిల్లా సహాయ కార్యదర్శి శివ నాయక్, గోపి, చంటి, పవన్ నరేందర్, నాగరాజు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**• ఎస్సై పవన్**



డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేస్తున్న ఎస్సై పవన్

**పరకాల, అక్టోబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల లోని వెల్లంపల్లి రహదారిలో ఎస్సై. పవన్, ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు. మద్యం సేవించి వాహనం నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, మైనర్లు వాహనాలు నడిపితే యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వాహనదారులు హెల్మెట్, లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలు నివారించాలని సూచించారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఎస్సై ల తో పాటు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.


## బిస్మిల్లా ఈవెంట్స్‌ను ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించిన మాదిరి ప్రిథ్వీరాజ్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్చెరు పట్టణంలో నూతనంగా ప్రారంభమైన బిస్మిల్లా ఈవెంట్స్ టెంట్ హౌస్ వివాహాలు, శుభకార్యాలు, వేడుకలు మరియు ప్రత్యేక సందర్భాల కోసం అవసరమైన అన్ని రకాల సదుపాయాలను ఒకే చోట అందించే ఆధునిక ఈవెంట్ సెంటర్‌గా ఆవిష్కృతమైంది. ఆధునిక సదుపాయాలను అందిస్తున్న బిస్మిల్లా ఈవెంట్స్ టెంట్ హౌస్ను ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించిన మాదిరి ప్రిథ్వీరాజ్. అనంతరం యజమాని,సిబ్బందిని అభినందించి,వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దాడిని తీవ్రంగా ఖండించిన బాన్సువాడ వేదాంత్ మౌర్య



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ దాడికి యత్నించిన వ్యక్తి వ్యక్తిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బాన్సువాడ వేదాంత్ మౌర్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఒక కేసు విచారణ సందర్భంగా వాదనలు వినిపిస్తున్న లాయర్ రాకేష్ ఏకంగా చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ పై దాడి చేసేందుకు యత్నించాడు. తన షూను తీసి సీజేపై విసిరేందుకు ప్రయత్నించగా అప్రమత్తమైన భద్రతా సిబ్బంది, తోటి లాయర్లు అప్రమత్తమై తనను అడ్డుకున్నారు.భారత దేశ న్యాయవ్యవస్థలో అత్యున్నత స్థానంలో ఉన్న బీఆర్ గవాయ్‌పై జరిగిన దాడి దేశ ప్రజలను కలచివేసింది. ఈ ఘటనను పలు పార్టీల నేతలు, ప్రముఖులు ఖండించాలని కోరుతూ,మన దేశ న్యాయవ్యవస్థలో అత్యున్నత స్థానంలో ఉన్న గౌరవనీయులపై దాడి చేసి భయపెట్టే ఈ నీచమైన ప్రయత్నాన్ని ఖండించడానికి మాటలు సరిపోవని అన్నారు.ఇది మన దేశ చరిత్రలో ఒక చీకటి రోజని ఇలాంటి పిరికిపంద దాడులతో తాను వెనక్కి తగ్గబోనని ధైర్యంగా ప్రకటించిన మన అజేయమైన భారత ప్రధాన న్యాయమూర్తి బీ.ఆర్.గవాయ్ గారికి మా విద్యార్థి లోకం మరియు సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ మద్దతు ఎల్లప్పుడు ఉంటుందని తెలిపారు.వేదాంత్ మౌర్య పత్రిక ప్రకటనలో వెల్లడించారు

# సిగాచి పరిశ్రమ ప్రమాద బాధిత కుటుంబాలకు ప్రకటించిన కోటి హామీ నెరవేరదా....?





**ఘోర దుర్ఘటనకు కారణమైన పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి.**

**సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు.**

**సిగాచి బాధిత కుటుంబాలకు పూర్తి పరిహారం అందేవరకు సీఐటీయూ అండగా ఉంటుంది.**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్.**

**ప్రభుత్వం స్పందించకుంటే బాధిత కుటుంబ సభ్యులతో కలిసి సీఎం ఇంటి ముందు ఆందోళన. వీరయ్య**

**హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు బాధిత కుటుంబాలతో సిఐటియు భారీ ధర్నా**

**జాయింట్ లేబర్ కమిషనర్‌కు వినతి**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పాశమైలారం పారిశ్రామిక వార్డుల గలసిగాచి పరిశ్రమ ప్రమాద బాధిత కుటుంబాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన కోటి హామీ 100 రోజులైన ఎందుకు నెరవేరలేదని, ఘోర దుర్ఘటనకు కారణమైన పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవడంలో ఎందుకు అలసత్వం ప్రదర్శిస్తున్నారని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. ఈరోజు హైదరాబాద్ లో రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలతో కలిసి భారీ ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం జాయింట్ లేబర్ కమిషనర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ ధర్నా సిఐటియు పాశమైలారం పారిశ్రామిక క్లస్టర్ కమిటీ కన్వీనర్ అతిమేల మానిక్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ కోటి రూపాయల నష్టపరిహారం ప్రకటించి ఇప్పటివరకు 25 లక్షల రూపాయలు మాత్రమే బాధిత కుటుంబాలకు అందజేశారని విమర్శించారు. గాయపడిన క్షతగాత్రులకు పూర్తి పరిహారం ఇవ్వాలని, కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ సిగాచి బాధిత కార్మికులకు న్యాయం జరిగే వరకు సిఐటియు అండగా ఉంటుందన్నారు.ఈ ప్రమాదంలో కుటుంబ యజమాని పెద్దదిక్కుని కోల్పోయి బాధిత కుటుంబాలు తీవ్ర విషాదంలో ఉన్నారన్నారు. ప్రమాదం జరిగిన రోజు పరిశ్రమలో 143 మంది కార్మికులు పనిచేస్తున్నారని 54 మంది మృతి చెందగా అందులో 46 మంది డిఎన్ఏ టెస్ట్ ద్వారా డెడ్ బాడీని గుర్తించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారనీ తెలిపారు. 61 మంది కార్మికులు ప్రమాదం నుండి బయటపడినారన్నారు. ఈ కార్మికులంతా అత్యధిక మంది వలస కార్మికులు దేశంలోని వివిధ రాష్ట్రాలు బీహార్, ఒరిస్సా,ఉత్తర్ ప్రదేశ్,మధ్యప్రదేశ్, దెంగాల్,అస్సాం,రాజస్థాన్,మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలకు చెందిన వారు ఉన్నారు.సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన పరిహారం చెల్లించకుంటే సీఎం ఇంటిముందు బాధిత కుటుంబాలతో కలిసి నిరసన తెలియజేస్తామని అన్నారు. ప్రమాద ఘటన జరిగిన మరుసటి రోజు ముఖ్యమంత్రి, మంత్రులు ఘటన స్థలాన్ని సందర్శించారని, మృతి చెందిన కార్మిక కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయలు,గాయపడి క్షతగాత్రులకు రూ.10లక్షలు నష్టపరిహారం ఇచ్చి ఆదుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించారని తెలిపినా వారికి నేటికి న్యాయం జరగలేదన్నారు. రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్ర మంత్రులుగా కిషన్ రెడ్డి,బండి సంజయ్ లు ఉన్న కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల రూపాయలు ఎందుకు ఇప్పించడం లేదని అన్నారు.గత మూడు నెలలుగా జీతాలు లేకా కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. సిగాచీ పరిశ్రమ ప్రమాద బాధిత కార్మిక కుటుంబాలకు పూర్తి ఇష్టసరిహారం ఒకే విడతలో ఇవ్వాలని, ప్రమాదానికి కారణమైన యాజమాన్యంపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్,రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్,రాష్ట్ర ఉపాధ్యక్షులు రమ రాష్ట్ర కార్యదర్శి పద్మశ్రీ రాష్ట్ర నాయకులు శసోమన్న,సిఐటియు సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పి పాండురంగారెడ్డి, నాయకులు శాంత కుమార్, రాజు, తలారి శ్రీనివాస్, నాగ ప్రసాద్, వెంకటేష్, చంద్రయ్య, బంగారాజు,పుల్లంరాజు, శంకరయ్య,నరసింహారెడ్డి సిగాచీ పరిశ్రమ ప్రమాద బాధిత కుటుంబ సభ్యులు సిఐటియు కార్యకర్తలు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వాల్మీకినగర్‌లోని మహర్షి వాల్మీకి ఆలయంలో ఘనంగా జరిగిన వాల్మీకి జయంతి వేడుకలు...





**కరీంనగర్ టౌన్ అక్టోబర్ 7(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్‌లోని అఖిల భారతీయ వాల్మీకి మహాపంచాయతి కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు చావరియా కరణ్ సింగ్ నివాసితులైన వాల్మీకినగర్‌లోని మహర్షి వాల్మీకి ఆలయంలో ప్రతి సంవత్సరం వాల్మీకి జయంతి సందర్భంగా పూజలు మరియు అన్నదాన కార్యక్రమాలను దాదాపు 50 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు. అదేవిధంగా అక్టోబర్ 7న ఉదయం 10.30 గంటలకు మహాపూజలు, హెూమాలు మరియు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించబడింది. ఈ పూజా కార్యక్రమానికి అందరినీ ఆహ్వానించడము జరిగింది. కాబట్టి, వాల్మీకి జయంతి సందర్భంగా వాల్మీకినగర్‌లోని మహర్షి వాల్మీకి ఆలయంలో నిర్వహించే పూజలు మరియు అన్నదాన కార్యక్రమానికి అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వేడుకున్నము, ఈ కార్యక్రమానికి అఖిల భారతీయ వాల్మీకి మహాపంచాయత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు-చావరియా కరణ్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ చల్లా స్వరూప్రాణి-హరి శంకర్, సుగుణ రావు, మాజీ కార్పొరేటర్ 46వ డివిజన్ వంగల శ్రీదేవి పవన్ కుమార్, మాజీ కార్పొరేటర్ 46వ డివిజన్ మాచర్ల ప్రసాద్ గౌడ్, వాల్మీకినగర్ సీనియర్ సిటిజన్ జేడి. భగవాన్, చ.వినయ్, జేడి. వినీత్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలలో కమ్యూనిస్టులను ఆదరించండి

● సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి పై దాడి భారత రాజ్యాంగాన్ని అవమానించడమే... ● నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు



**కురవి అక్టోబర్ 07(పి.సి.డబ్ల్యూ న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాటాలు సలిపే కమ్యూనిస్టులను ఆదరించాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి పిలుపు నిచ్చారు సిపిఐ కొరవి మండల కార్యవర్గ సమావేశం తురక రమేష్ అధ్యక్షతన జరగ ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ,బిజెపిలకు వ్యతిరేకంగా కలిసి వచ్చే శక్తులతో కలిసి స్థానిక సంస్థల ఎన్నికలలో ఎక్కువ స్థానాల్లో పోటీ చేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు జరిపే కమ్యూనిస్టులను ఈ ఎన్నికలలో బలపరచాలని పిలుపునిచ్చారు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి పై మనువాదుల ప్రతినిధి, సనాతన ధర్మం పేరుతో నిండు కోర్టులో దాడి చేయడానికి పూనుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తూలి , మతోన్మాద ముసుగులో రాజ్యాంగ వ్యవస్థలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా దాడులు చేయడం బిజెపి పదేళ్ల పాలనలో పరిపాటిగా మారిందనీ, ఇలాంటి చర్యలతో రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేయాలని కుయుక్తులను బిజెపి బరి తెగించి అమలు చేస్తుందనీ,ఇలాంటి విధానాలు ప్రజాస్వామ్యానికి తీరని కళంకమని అన్నారు. సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, దొంతు రామ్మూర్తి, బుడమ వెంకన్న, దూది కట్ల సారయ్య, రామగోని రవి, కలగూర నాగరాజు, బొల్లం ఉప్పలయ్య, నిలుగొండ నాగేశ్వర రావు, బొల్లు వెంకన్న, రేపకుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల చోరీపై సంతకాల సేకరణ ముమ్మరం చేయండి

● జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్





**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఓట్ల దొంగలు గద్దె దిగండి అనే ఉద్యమం పిలుపులో భాగంగా ఓట్ల చోరీపై సంతకాల సేకరణకు కాంగ్రెస్ నాయకులు నడుం బిగించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో మండల, పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆదేశానుసారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సూచన మేరకు ఓట్ల చోరీపై సంతకాల సేకరణ చేపట్టాలని కోరారు. బీజేపీ, ఎన్నికల సంఘం కుమ్మక్కుపై ప్రజలకు వివరిస్తూ సంతకాల సేకరణ చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో అక్రమాలకు కుట్ర పన్నడమే బిజెపి పని అని ఆరోపించారు. ఎన్నికలను ప్రభావితం చేయడానికి బీహార్లో ఓటర్ల జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ చేపట్టారని అన్నారు. ఏడాది కిందట చేపట్టాల్సిన ఈ సవరణ ప్రక్రియను ప్రతిపక్షాల ఓట్లను తొలగించాలని ఉద్దేశపూర్వకంగా ఇప్పుడు చేపట్టారని విమర్శించారు. ఎన్నికల కమిషన్ తనకున్న రాజ్యాంగ ప్రతిపత్తిని దుర్వినియోగం చేస్తుందని ఆరోపించారు. ఇవన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లి బిజెపి అక్రమాలను ఎండగట్టి ప్రజాభిప్రాయ సేకరణకు సంతకాలు తీసుకోవాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. అంతేకాకుండా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలలో ఖమ్మం ప్రత్యేకతను మరోసారి నిరూపించాలని అన్నారు. అంసెబ్లీ ఎన్నికల్లో పది కి పది సీట్లు ఎలా అయితే సాధించామో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా అన్ని పంచాయతీలను కాంగ్రెస్ కే దక్కేలా పని చేయాలని బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులకు దిశా నిర్దేశం చేసినారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు టిపిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్, జిల్లా ఓబిసి సెల్ అద్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, బోజెడ్ల సతీష్, దగ్గుల రఘుపతిరెడ్డి, చావ వేణు, కందిమల్ల వీరబాబు, వేముల కృష్ణప్రసాద్, మండల కాంగ్రెస్ అద్యక్షులు వడ్డే నారాయణరావు, కళ్ళెం వెంకటరెడ్డి, భూక్యా బాలాజి నాయక్, సూరంశెట్టి కిషోర్, కొమ్మినేని రమెష్ బాబు, గాలి దుర్గారావు, వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, శీలం వెంకటనర్సిరెడ్డి, స్వర్ణ నరేంద్ర, తలారి చంద్రప్రకాష్, కాపా సుధాకర్, కాసర చంద్రశేఖర్ రెడ్డి, మిరియాల రమణగుప్త, ఎదునూరి సీతారాములు తదితర నాయకులు పాల్గొన్నారు.

# పటాన్చెరు డివిజన్లో బస్తి బాట కార్యక్రమం నిర్వహించిన మెట్టు

- GHMC విద్యుత్ అధికారులతో కలిసి పాల్గొన్న పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బస్తీ బాట కార్యక్రమంలో ఈ రోజు పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ విద్యుత్ అధికారులతో కలిసి పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని జెపి కాలనీ, అంబేద్కర్ కాలనీలను సందర్శించి కాలనీలలో విద్యుత్ లూస్ లైన్లు, రిగ్లాస్మెంట్ కండక్టర్, మిడిల్ పోల్స్ వంటి సమస్యలను పరిశీలించి వాటిని సరి చేయాలని సూచనలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కామేశ్వర రావు, శ్రీనాథ్ గారు,భాస్కర్ రావు, సంజీవ్, జగదీష్,సిబ్బంది, ఫోర్మన్ వెంకట్ రెడ్డి,లైన్ మెన్ ప్రభాకర్,లైన్ మెన్ రాజు,లైన్ మెన్ వెంగయ్య,కాలనీవాసులు జనార్దన్ రెడ్డి,కంకర్ శ్రీనివాస్,స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఘనంగా కొమరం భీమ్ వర్ధంతి

● నివాళులర్పించిన ప్రిన్సిపల్ ఆవునూరి అంజయ్య



**బెల్లంపల్లి అక్టోబర్ 07(పిసిడబ్ల్యూ న్యూస్):**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో మంగళవారం కొమరం భీం వర్ధంతిని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. కళాశాల ప్రాంగణంలో కళాశాల ప్రిన్సిపల్ ఆవునూరి అంజయ్య కొమురం భీం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆవునూరి అంజయ్య మాట్లాడుతూ కొమురం భీమ్ కొమురం భీం ఆశయాలను కొనసాగించాలని విద్యార్థులకు పిలుపునిచ్చాడు. జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో పోరాడిన కొమరం భీం విద్యార్థిని విద్యార్థులకు స్ఫూర్తి ప్రదాతగా అభి వర్ణించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ లెక్చరర్ కృష్ణవేణి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సోమయ్య, లైబ్రరీ న్ నరేంద్ర కుమార్, అధ్యాపకులు గురుపాదం, చంద్రయ్య, కర్నాకర్, లక్ష్మణ్, డాక్టర్ ఉపేందర్, తిరుమల, దేవి, శ్రావణి, మౌనిక, నరేష్, నవీన్ విద్యార్థిని విద్యార్థులు కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాలలో బి ఫార్మసీ, ఫార్మా డి, ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్ ప్రవేశాల కొరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్

**బెల్లంపల్లి అక్టోబర్ 07(పిసిడబ్ల్యూ న్యూస్):**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో బి ఫార్మసీ, ఫార్మా డి, ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్ ప్రవేశాల కొరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించడం జరిగింది. 147 విద్యార్థులు కౌన్సిలింగ్ కొరకు రిజిస్ట్రేషన్ చేసుకోగా 140 మంది విద్యార్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయినట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మారం దేవేందర్ ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 07 నుండి 09 వరకు మూడు రోజులు సర్టిఫికేట్ వెరిఫికేషన్ నిర్వహిoచటం జరుగుతుందని అన్నారు. అర్హత గల వర్గాలు విద్యార్థులు విద్యార్థులు తమ స్లాట్ బుకింగ్ చేసి, తగిన సర్టిఫికేట్లు, ర్యాంక్ కార్డ్, హాల్ టికెట్, ఆదార్ కార్డ్, కాస్ట్ , ఇన్కమ్ సర్టిఫికేట్లు మొదలైన అన్ని అవసరమైన పత్రాలు తీసుకువచ్చి హాజరు కావాలి. NCC, SPORTS, CAP, PHC, ANGLO-INDIAN ప్రత్యేక వర్గాల అభ్యర్థులు తమ సర్టిఫికేట్ వెరిఫికేషన్ కోసం గవర్నమెంట్ పాలిటెక్నిక్, మసాబ్ ట్యాంక్, హైదరాబాద్ కేంద్రాన్ని మాత్రమే ఎంచుకోవాలి. విద్యార్థులు సమయానికి సర్టిఫికేట్ వెరిఫికేషన్ పూర్తి చేసుకొని, కౌన్సెలింగ్ ప్రక్రియలో పాల్గొనవలసిందిగా కోరుకుంటున్నాము

# సిజెఐ గవాయ్‌పై దాడి... రాజ్యాంగంపై దాడినే...

● మనువాదిపై దేశద్రోహం కేసు నమోదు చేయాలి.

● రాజ్యాంగం మార్చి మనుస్మృతిని తీసుకువచ్చే కుట్రలో భాగమే దాడి.

● డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్ కుమార్,

● దళిత ప్రజా,విద్యార్థి సంఘాల ఆద్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన.



**హన్మకొండ,అక్టోబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** దేశ అత్యున్నత న్యాయ స్థానమైన సుప్రీంకోర్టు సి జె ఐ బి ఆర్.గవాయ్ పై మనువాధ ముసుగులో ఉన్న లాయర్ రాకేష్ కిషోర్ దాడి చేయడం మూమ్మాటికి భారత రాజ్యాంగం పై చేసిన దాడిగా పరిగణించాలని, మానవ మృగంపై దేశ ద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్ కుమార్ పిలుపునిచ్చారు.మంగళవారం నాడు హనుమకొండ అంబేద్కర్ విగ్రహ సెంటర్ లో దళిత బహుజన ఫ్రంట్, ప్రజా సంఘాలు, విధ్యార్థి సంఘాల ఆద్వర్యంలో సి జె ఐ బీఆర్ గవాయ్ పై జరిగిన దాడికి నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు యం.చుక్కయ్య, స్వేరోస్ సంఘం రాష్ట్ర నాయకులు మారేపల్లి మనోజ్ మాట్లాడుతూ బిజెపి పాలనలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని, సాక్షాత్తు మన దేశ సుప్రీం కోర్టు న్యాయస్థానంలో మనువాధ గుండ అయిన రాకేష్ కిషోర్ దాడికి ప్రయత్నించడం యావత్ భారతదేశం మొత్తం సిగ్గుతో తలదించుకోవాలన్నారు.న్యాయ వ్యవస్థలో సైతం కుల రక్కసి తాండవీస్తూ బూసలు కొడుతూ నాట్యం చేస్తుందని, కులరక్కసిని కుకటి వేళ్ళతో పెకిలించి, ఈ మనువాధ వ్యవస్థకు ఘోరికట్టాలన్నారు. కాషాయికరణ పేరుతో కొన్ని శక్తులు అరచాకాలు చేస్తూ, మతాన్నిపెంపోందిస్తుందని అన్నారు. ఈ సంఘటనపై దేశం ముక్త కంఠంతో ఖండించాలని వారు కోరారు. మనువాధి రాకేష్ పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలన్నారు.పవిత్రమైన భారత రాజ్యాంగాన్ని మనువాధుల చేర నుండి రక్షించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, కేయూ జెఎసి చైర్మన్ డాక్టర్ మంద వీరస్వామి, డిబిఎఫ్జిల్లా అధ్యక్షులు కొమ్ముల కరుణాకర్, అనిత,సిపిఎం పార్టీ జిల్లా నాయకులు యం. చుక్కయ్య, వెంకట్,వీరన్న, సాంబయ్య, స్వేరోస్ సంఘం రాష్ట్ర నాయకులు మారేపల్లి మనోజ్, శ్రీనివాస్, దూడల సిద్దార్థ, మనోజ్, సౌజన్, పాల్, రమేష్, రాజు, రమ తదితరులు పాల్గొన్నారు.

# 11వ భారత జాతీయ జానపద సాహిత్య భాష సదస్సుకు డా. బానోత్ స్వామి



**హన్మకొండ,అక్టోబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కాకతీయ విశ్వ విద్యాలయం వరంగల్ తెలుగు శాఖలో ప్రస్తుతం పోస్ట్ డాక్టోరల్ ఫెలోగా పనిచేస్తున్న డా. బానోత్ స్వామికి పంజాబ్ విశ్వ విద్యాలయం జానపద, భాషా శాఖ మరియు భారతీయ భాష సంస్థ నుండి సదస్సు ఆహ్వానం అందింది. భారతీయ భాష సంస్థ మైసూరు మరియు పంజాబ్ విశ్వ విద్యాలయం జానపద శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు అక్టోబర్ 8 నుండి 10 2025 వరకు జరిగే " భారత జాతీయ లింగ్విస్టిక్స్ మరియు జానపద సాహిత్యం" అనే సదస్సులో తెలంగాణ రాష్ట్రంలో అంతరించిపోతున్న గిరిజన మౌఖిక భాషలు అనే అంశం మీద పత్ర సమర్పణ చేయనున్నారు. సదస్సుకు ఎంపికైన డా: బానోత్ స్వామి కు విశ్వ విద్యాలయం ఆర్ట్స్ డీన్ ఆచార్య సురేష్ లాల్, పర్యవేక్షకులు జరుపుల రమేష్, తెలుగు శాఖ అధ్యక్షులు మామిడి లింగయ్య, కేయూ పాలకమండలి సభ్యులు డాక్టర్ చిర్ర రాజు మరియు తెలుగు శాఖ అధ్యాపకులు అభినందించారు.

# దేశ అభివృద్ధికి మానసిక అనారోగ్యం గొడ్డలి పెట్టు

● డాక్టర్ గోంగూర వెంకటేశ్వరావు




**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :**దేశాభివృద్ధికి అనారోగ్యం గొడ్డలి పెట్టని, దీని ద్వారా వయసుతో సంబంధం లేకుండా ఆత్మహత్యలకు పాల్పడడం, ఒక ప్రణాళిక, లక్ష్యంలేకుండా పనులు నిర్వహించి ఒత్తిడి, అలసటకు గురై అనారోగ్యం పాలవుతున్నారని లయన్స్ క్లబ్, ఖమ్మం మానసిక ఆరోగ్య అవగాహన వారోత్సవాలలో భాగంగా మంగళవారం పెవిలియన్ గ్రౌండ్ నడక సాధకులకు జరిగిన మానసిక ఆరోగ్యంపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ గోంగూర వెంకటేశ్వరావు వాకర్ మిత్రులకు అవగాహన కలిగించారు. అదేవిధంగా డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రాంబాబు లు నడకతో ఏవిధంగా మానసిక ఆరోగ్యాన్ని పెంచికోవచ్చో తెలిపారు. ఈ కార్యక్రమంలో లైయన్స్ క్లబ్ అద్యక్ష, ప్రదాన కార్యదర్శులు డాక్టర్ పూర్ణ చందర్ రావు, నాగేశ్వరావు, గోవర్ధన్ లతో పాటుగా పెవిలియన్ గ్రౌండ్ వాకర్ కమిటీ సభ్యులు రామనాథం, రాకం శ్యామ్ బాబు, విజయ్, దామోదర్ రెడ్డి, సోమయ్య, శ్రీనివాస్, మురళీ, నరసింహారావు, వెంకటేశ్వరావు, జ్యోతి, రమా శేఖరం, కిరణ్ మహి పాల్గొన్నారు.

# ఎన్నికలలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పోటీ చేస్తున్నది

- సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికలు ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామపంచాయతీ ఎన్నికలలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పోటీ చేస్తుందని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం ముఖ్య కార్యకర్తల ఎన్నికల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఖమ్మం డివిజన్ పరిధిలో కారేపల్లి, కామేపల్లి, ఏన్కూరు, వైరా, కొణిజర్ల, చింతకాని, బోనకల్లు, రఘునాథపాలెం మండలాలలో పార్టీ నిర్మాణం ఉన్న గ్రామాలలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పోటీ చేస్తుందని జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ లు ప్రకటించారు. కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికలలో అనేక ఉచిత వాగ్దానాలు చేసి వాటిని అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను నిలువునా మోసం చేసిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు పూర్తికావస్తున్నా స్థానిక సంస్థల ఎన్నికలు జరపకుండా గ్రామీణ ప్రాంతంలో పాలనను గాలికి వదిలేసిందన్నారు. పాలకవర్గాలు లేక గ్రామపంచాయతీలో పనులు నడవక గ్రామీణ ప్రాంతాలు దుర్భరంగా ఉన్నాయన్నారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఎంపీటీసీ, జడ్పిటిసి, పంచాయతీ, జిల్లా పరిషత్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో దళారులు, పెత్తందారులు, డబ్బులు వెదజల్లి ప్రజలను అనేక ప్రలోభాలకు గురిచేసి ఓటును సరుకుగా మార్చి ఓటుకు నోటు పద్ధతిని ప్రవేశపెట్టి ప్రజల ఓట్లను కొనుగోలు చేసి గ్రామాలపై ఆధిపత్యం చలాయించాలని చూస్తున్నారని ఆరోపించారు. దొర పాలన కొనసాగించిన బిఆర్ఎస్ పార్టీ, వాగ్దానాలు అమలు చేయలేక, అసమర్ధ పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీ తమ దళారులను, పార్టీ నాయకులను, కార్యకర్తలను ప్రజలపైకి ఉసిగొలిపి గ్రామీణ ప్రాంతాలపై దౌర్జన్య పూరితంగా అధికారంకోసం ఆరాటపడుతున్నారని విమర్శించారు. అనేక తప్పుడు మార్గాలను అనుసరించి ఏ విధంగానైనా పంచాయితీలను గెలుచుకొని ప్రజలను మోసం చేయడానికి సిద్ధపడుతున్నారని దుయ్యబట్టారు. ప్రజలు, ప్రజాస్వామికవాదులు, నిజాయితీపరులైన మేధావులు కమ్యూనిస్టుల పక్షాన నిలవాలన్నారు. ప్రగతిశీల శక్తులు, విప్లవ పార్టీలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజల కోసం పనిచేస్తున్న సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ప్రజలందరూ బలపరచాలని కోరారు. డివిజన్ వ్యాప్తంగా వార్డులు, గ్రామపంచాయతీలు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలుగా పోటీ చేయడానికి స్థానిక కమిటీలను అప్రమత్తం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ నాయకులు షేక్ ఖాసిం, వై ప్రకాష్, పి మోహన్ రావు, షేక్ సుబహాన్, వివి రావు, వై జానకి, టి మురళి, కోయల శ్రీనివాస్, కంచర్ల శ్రీనివాసరెడ్డి, షేక్ ఖాసిం ఖాన్, జి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## స్మృతి వనం - గ్రీన్‌ల్యాండ్ ప్రాజెక్ట్ పోస్టర్‌ను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి



**హన్మకొండ,అక్టోబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :**హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మంగళవారం "స్మృతి వనం – గ్రీన్‌ల్యాండ్ ప్రాజెక్ట్" పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ పోస్టర్‌ను కేర్ అండ్ క్యూర్ సంస్థ ఆధ్వర్యంలో, ఆ సంస్థ వ్యవస్థాపకుడు మరియు గ్రీన్ ల్యాండ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డా. ఆచార్య రవి కుమార్ వెలుదండి రూపొందించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గ్రీన్ ల్యాండ్ ప్రాజెక్ట్ యొక్క ప్రధాన లక్ష్యం గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో విస్తృతంగా పచ్చదనాన్ని పెంపొందించడం మరియు పర్యావరణ సమతుల్యత ను స్థాపించడం అని తెలిపారు. ఈ కార్య క్రమానికి ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజల సహకారం కూడా అత్యవసరమని అన్నారు. "మీ మొక్కతో వరంగల్ భవిష్యత్తు" అనే నినాదంతో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్ ద్వారా పౌరుల్లో పర్యావరణ అవగాహనను పెంపొందించి, భవిష్యత్తు తరాల కోసం హరిత భవిష్యత్తు నిర్మించడమే లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా డా. ఆచార్య రవి కుమార్ వెలుదండి మాట్లాడుతూ, "ఒక మొక్కను నాటడం అంటే ఒక ప్రాణాన్ని సృష్టించడం. ప్రతి పౌరుడు హరిత వరంగల్ నిర్మాణంలో భాగస్వామి కావాలి," అని పిలుపునిచ్చారు. ప్రాజెక్ట్‌లో భాగంగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో 'స్మృతి వనాలు' ఏర్పాటు చేయబడతాయి. వీటిలో ప్రజలు తమ కీర్తిశేషుల జ్ఞాపకార్థం మొక్కలు నాటే అవకాశం కల్పించబడుతుంది. ప్రాజెక్ట్ నిర్వాహకులు ప్రజలందరినీ తమ వంతు పాత్రగా ప్రతి ఇంటి వద్ద కనీసం ఐదు మొక్కలు నాటాలని, ఈ తరం మరియు రానున్న తరాలకు పచ్చదన వారసత్వాన్ని అందించాలని కోరారు.

## గురుకుల పార్ట్ టైం, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు విడుదల చేయాలి

**- గురుకులాల్లో పెండింగ్ కాస్మోటిక్, డైట్ ఛార్జీలు విడుదల చేయాలి**

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్**




**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** గురుకుల విద్యాలయాల్లో పనిచేస్తున్న పార్ట్ టైం ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీతాలను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఖమ్మం నగర ముఖ్య కార్యకర్తల సమావేశం సుందరయ్య భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి టి ప్రవీణ్ మాట్లాడుతూ...తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకులాలలో పని చేస్తున్న పార్ట్ టైం, ఔట్ సోర్సింగ్ టీచర్లు కు 4 నెలలుగా జీతాలు పెండింగ్ ఉన్నాయని వెంటనే వాటిని విడుదల చేసి ఉద్యోగులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నెలలు తరబడి చూసి జీతాలు రాలేదని ఉపాధ్యాయులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. తక్షణమే పెండింగ్ జీతాలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఆధార్ అఫ్ డెట్ అనే పేరుతో అందరికి డైట్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయడం లేదు. పూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాలు కూడా విడుదల చేయలేదు. ఇలాంటి పరిస్థితుల్లో అణగారిన వర్గాల విద్యార్థులు ఎలా చదువుకుంటారని నిలదీశారు. వారికి కేటాయించిన బడ్జెట్, నిధులు ఇవ్వకుండా ప్రభుత్వం తాత్సారం చేయడం దుర్మార్గపు చర్య అన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే ఈ సమస్యలు పరిష్కారం చేసి టీచర్ల, విద్యార్థుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. **బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు తక్షణమే విడుదల చేయాలి** రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలలకు రెండేళ్ళుగా బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థి తల్లిదండ్రులకు పాఠశాలలు లేఖలు రాశారు. దీనివల్ల పాఠశాలల్లో చదువుతున్న 23 వేల మంది దళిత విద్యార్థులు, 7 వేల మంది గిరిజన విద్యార్థులు చదువు అగమ్యగోచరంగా మారిందని, పాఠశాలలకు ఇవ్వాల్సిన 154 కోట్లు బకాయిలు తక్షణమే విడుదల చేసి విద్యార్థులు భవిష్యత్ నష్టపోకుండా చూడాలన్నారు.గత 6 నెలలుగా విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం స్పందించడం లేదని రాష్ట్రంలో విద్యారంగంలో బకాయిలు, ఫీజులు, అంతా గందరగోళంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రివ్యూచేసి సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. లేకపోతే విద్యార్థి తల్లిదండ్రులు కలుపుకొని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రాజు నగర నాయకులు త్రినాథ్, లోకేష్, మనోజ్, రమణ, అభి, సుశాంత్ పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టులో భారత రాజ్యాంగంపై దాడి

**న్యాయమూర్తుల తీర్పు మతాలకు కాదు రాజ్యాంగానికి లోబడి ఉంటుంది**

**సుప్రీంకోర్టులో మనువాదుల దాడి దేశ భవిష్యత్తుకు ప్రమాదం**

**యాదృచ్ఛికంగా కాదు, ఆర్ఎస్ఎస్ ముసుగులో చేసిన దాడి**

**ఆర్ఆర్ఎస్ చీఫ్ బహిరంగ క్షమాపణ చెప్పాలి**

**దేశవ్యాప్తంగా మత ఘర్షణలకు కారణమౌతున్న ఆర్ఎస్ఎస్ ను నిషేధించాలి**

**కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ డిమాండ్**

**కెవిపిఎస్ ఆధ్వర్యంలో నల్ల గంతలతో నిరసన ర్యాలీ**




**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** భారత దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై రాకేష్ కిషోర్ మత చాందస ఉగ్రవాదిలా తన బూటు విసిరి దాడి చేయడాన్ని కెవిపిఎస్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ డిమాండ్ చేశారు. మంగళవారం కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని మంచికంటి ఫంక్షన్ హాల్ నుండి ఎన్నెస్పీ క్యాంప్ గేట్ వరకు కండ్లకు నల్ల గంతలను ధరించి నిరసన ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన నిరసనసభలో మనోహర్ మాట్లాడుతూ... సోమవారం సుప్రీంకోర్టులో జరిగిన దాడి భారత రాజ్యాంగంపై జరిగిన దాడిగా చూడాలన్నారు. ఈ ఘటన దేశం యావత్తు ఉలిక్కిపాటుకు గురిచేసిందన్నారు. ఇది యాదృచ్ఛికంగా జరిగింది కాదని, మనువాద ఆర్ఎస్ఎస్ ముసుగులో పథకం ప్రకారం గవాయ్ ని హత్యచేయాలనే కుట్రతోనే చేసిన దాడిగానే చూడాలన్నారు. సనాతన ధర్మం ముసుగులో దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులోనే సీజేఐపై భౌతిక దాడికి పాల్పడటం దేశ చరిత్రలోనే చీకటి రోజుగా అభివర్ణించారు. న్యాయమూర్తులు ఇచ్చే తీర్పులు రాజ్యాంగానికి లోబడి కాకుండా మతం, దేవుళ్ళు, సనాతన ధర్మానికి లోబడి ఉండాలని ఆర్ఎస్ఎస్, బీజేపీలు విస్తృతంగా ప్రచారం చేయడం వల్లనే ఇటువంటి దాడులు జరుగుతున్నాయన్నారు. మహాత్మా గాంధీని హత్య చేసిన గాడ్సేను పూజించాలని చెప్పే సనాతన భావజాల వ్యాప్తి వలన మత ఉగ్రవాదులుగా తయారయ్యి ఇలాంటి దుశ్చర్యలకు, దాడులకు పూనుకుంటున్నారని, ఇదీ దేశ భవిష్యత్తుకు పెద్ద ప్రమాదమని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సిజేఐ పై మనువాద ముసుగులో జరిపిన దాడి పట్ల ఆర్ఆర్ఎస్ చీఫ్ బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని గౌరవించే ప్రజాస్వామ్య వాదులు, లౌకిక శక్తులు ఈ దాడిని ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు పాపిట్ల సత్యనారాయణ, బొట్ల సాగర్, ఎస్.కె సైదులు, కర్లకుంట నరేష్, సి.హెచ్ వీరభద్రం, వెల్తూరు రామనాథం, బాలు, భద్రం తదితరులు పాల్గొన్నారు.

# కౌమార దశ నుండి హెచ్ఐవి గురించి అవగాహన కలిగి ఉండాలి

**ఆరోగ్య సిబ్బంది స్వఛ్ఛంద సంస్థలు ప్రజలలో హెచ్ఐవి కి సంబంధించిన అన్ని అంశాల గురించి అవగాహన కలిగించాలి**

**డాక్టర్ టాంజిన్ డైకిడ్ , డిప్యూటీ డైరెక్టర్ జనరల్ జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ**






**హన్మకొండ,అక్టోబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :**జాతీయ స్ట్రాటజిక్ ఇనార్మేషన్ కన్సల్టెంట్ రాజీవ్ తివారి తో కలిసి హనుమకొండ, వరంగల్ జిల్లాలో ఎయిడ్స్ నియంత్రణకు సంబంధించిన కార్యక్రమాల అమలు తీరును వివిధ స్థాయిలలో పరిశీలించారు. హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ ఏ. అప్పయ్య అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ టి. మదన్ మోహన్ రావు వరంగల్ డిఎంహెచ్వో డాక్టర్ బి. సాంబశివరావు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ చేపడుతున్నటువంటి వివిధ కార్యక్రమాలను తీసుకుంటున్న చర్యలను వివరించారు. ముందుగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల కడిపికొండలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థుల తో సమావేశమయ్యారు. ఈ సందరరేగా జిల్లాలో పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమం గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులతో మాట్లాడి వారికి ఉన్న అవగాహనను పరిశీలించారు. ఇటీవల రీజినల్ స్థాయిలో జరిగిన క్విజ్ కాంపిటీషన్లో ప్రథమ బహుమతి పొందిన దీక్షను అభినందించారు. కౌమార దశలోని విద్యార్థులందరికీ హెచ్ఐవి గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని హెచ్ఐవి గురించి మాట్లాడడానికి వెనకాడకూడదని, ఒక్కొక్క విద్యార్థి తనకు దగ్గరగా ఉన్న బంధువులు స్నేహితులు ఐదుగురికి అవగాహన కలిగించాలని ఆ ఐదుగురు ఒక్కొక్కరు మరో ఐదుగురికి అవగాహన కలిగించేలా చేయాలని ఈ చైన్ ను కంటిన్యూ చేసినట్లయితే సమాజంలో ప్రతి ఒక్కరికి సమాచారం అందుతుందన్నారు. హెచ్ఐవి తో బాధపడుతున్న వారి పట్ల వివక్ష ఉండకూడదని తెలియజేయాలని డాక్టర్ టాంజిన్ డైకిడ్ పేర్కొన్నారు. ముఖ్యంగా నాలుగు విధాలుగా మాత్రమే 1).అపరిచితులతో సురక్షితం గాని లైంగిక సంపర్కం 2).హెచ్ఐవి తో కలుషితమైన సూదులు సిరంజీలు వాడడం ద్వారా 3).హెచ్ఐవి తో కలుషితమైన రక్తాన్ని మరొకరికి ఎక్కించడం ద్వారా 4).హెచ్ఐవి సోకిన తల్లి నుండి పుట్టబోయే బిడ్డకు సోకుతుందని కావున పై విషయాలపై తగిన జాగ్రత్తలు తీసుకునే విధంగా ప్రత్యేక అవగాహన కలిగించాలన్నారు.అనంతరం కడిపికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. పీ హెచ్ సి లో నిర్వహిస్తున్న హెచ్ఐవి, టెస్టులను ఎంతమందికి నిర్వహించారు? గర్భిణీ స్త్రీలకు టెస్టులు, కౌన్సిలింగ్ ఏ విధంగా నిర్వహిస్తున్నారు? రికార్డులు పరిశీలించి, టెస్టింగ్ కిట్లు అందు బాటులో ఉన్నయా పరిశీలించారు. లేబరేటరీని పరిశీలించారు. క్షేత్రస్థాయి సిబ్బంది అయిన ఏఎన్ఎంలు మరియు ఆశలు గర్భిణీ స్త్రీలకు ఎప్పుడు పరీక్షలు చేస్తున్నారు. ఏ విధంగా కౌన్సిలింగ్ చేస్తున్నారు, ఒకవేళ గర్భిణీ స్త్రీ హెచ్ఐవి పాజిటివ్ గా ఉన్నట్లయితే తల్లి నుండి బిడ్డకు రాకుండా ఏ విధమైనటువంటి సేవలు అందుబాటులో ఉన్నాయి తదితర అంశాలను గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామాల లో వివిధ సందరాల్లో నిర్వహిస్తున్న సమావేశాల లో హెచ్ఐవి సంక్రమించకుండా తీసుకోవలసినటువంటి చర్యల గురించి, టెస్టింగ్ మరియు చికిత్స సౌకర్యాల గురించి తెలియ జేయాలన్నారు.అనంతరం హనుమకొండ టీబీ ఆసుపత్రిలో ఉన్నటువంటి "సంపూర? సురక్ష కేంద్రాన్ని సందర్శించి వారు క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్నటువంటి ఉచిత సమగ్ర ఆరోగ్య పరీక్షల శిబిరాల గురించి, వివిధ వ్యాధులపై అవగాహన కల్పించడంతో పాటు బీపీ, షుగర్, టీబీ, హెపటైటిస్, సుఖ వ్యాధులు మరియు హెచ్ఐవి లాంటి జబ్బులకు సంబంధించిన వ్యాధి నిర్ధారణ పరీక్షల గురించి , టెస్టింగ్ ట్రీట్మెంట్ మరియు ఫాలో లకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించడం జరిగింది. డ్యూ లిస్టు ప్రకారం తగిన ఫాలోఅప్ సేవలు అందించాలన్నారు. ఎంజీఎం ఆసుపత్రిలోని ఏ ఆర్ టి సెంటర్ ను, ఐ సి టి సి ని, హెచ్ఐవి వైరల్ లోడ్ టెస్టింగ్ లాబరేటరీని, కౌన్సిలింగ్ కేంద్రాన్ని మైత్రి ట్రాన్స్ క్లినిక్ లను సందర్శించి అందులోని ప్రతి విభాగంలోని డాక్టర్లు, టెక్నీషియన్లు, కౌన్సిలర్లతో వారు చేస్తున్న టెస్టులు, చికిత్స, కౌన్సిలింగ్, ఫాలో అప్ సేవల విధానాన్ని క్షుణ?ంగా అడిగి తెలుసుకుని సంబంధించిన రికార్డులను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ అల్లెం అప్పయ్య వరంగల్ డిఎంహెచ్ఓ డాక్టర్ బి సాంబశివరావు, ఎంజీఎం సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్, అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ టి. మదన్మోహన్రావు, రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ జాయింట్ డైరెక్టర్లు డాక్టర్ రవికుమార్, డాక్టర్ శిల్ప, డాక్టర్ టి. అనురాధ, కె. ప్రసాద్ ఎం రమేష్, మధు సూదన్ డిడి ల్యాబ్ సర్వీసెస్ కే. హరిత ఏడి ల్యాబ్ సర్వీసెస్, ఏఆర్టి సెంటర్ వైద్యులు డాక్టర్ సిహెచ్ సూర్య ప్రకాష్ డాక్టర్ రామ్ మనోహర్ రావు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ మోహన్ సింగ్ ,జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మేనేజర్ స్వప్న మాధురి జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, రామక ృష?, కమలాకర్, ట్రాన్స్జెండర్స్ రాష్ట్ర అధ్యక్షులు లైలా, ఇక్బాల్ పాషా ఐ సి టి సి కౌన్సిలర్లు స్వఛ్ఛంద సంస్థల ప్రతి నిధులు పాల్గొన్నారు.**జిల్లా కలెక్టర్ ను కలిసిన నాకో బృందం** జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ టాంజిన్ డైకిడ్ మరియు బ ృందం హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ని కలిసి మంగళవారం జిల్లాలో ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సంపూర? సురక్ష కేంద్రం, మరియు ఎంజీఎం ఏఆర్టి సెంటర్ల సందర్శించిన వివరాలను ఇతర అంశాలను గురించి వివరించారు.

# నిషేధిత మావోయిస్టు పార్టీ డివిజన్ కమిటీ కార్యదర్శి వరంగల్ సీపీ ఎదుట లొంగుబాటు

**- నిషేదిత సి.పి.ఐ మావోయిస్టు పార్టీ డివిజన్ కమిటీ కార్యదర్శి, సౌత్ బస్తర్, డివిజనల్ కమిటీ సభ్యుడు, దండకారుణ్య స్పెషల్ జోనల్ కమిటీ కి చెందిన మంద రూబెన్,ఏకన్నన్నఏమంగన్నఏసురేష్(67) వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఎదుట మంగళవారం లొంగిపోయాడు**






**హన్మకొండ,అక్టోబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :**వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలు వెల్లడిస్తూ హన్మకొండ జిల్లా, హసన్ పర్తి మండలం, వంగపాడు గ్రామానికి చెందిన మంద రూబెన్,ఏకన్నన్నఏమంగన్నఏసురేష్ 1979 సంవత్సరంలో కాజీపేట లోని ఆర్. ఈ. సిలో హాస్టల్ మెస్ విభాగంలో పని చేస్తున్న సమయంలో రాడికల్స్ యూనియన్స్ నిర్వహించే సంస్కృతిక కార్యక్రమాలకు ఆకర్షితుడై మావోయిస్టు పార్టీమాజీ ప్రధాన కార్యదర్శి, ఒక్కప్పటి ఆర్. ఈ.సి పూర్వ విద్యార్థి నంబాల కేశవరావు పిలుపు నందు కొని మావోయిస్టు పార్టీలో చేరి అజ్ఞాతంలోకి వెళ్ళిపోయాడు. 1981 సంవత్సరం నుండి 1986 వరకు నేషనల్ పార్క్ దళ కమాండర్ లంక పాపిరెడ్డి నాయకత్వం దళ సభ్యుడుగా కుంట, బస్టర్ ప్రాంతాల్లో పనిచేసాడు. 1987లో మావోయిస్టు పార్టీ నాయకత్వం రూబెన్ ను ఏరియా కమిటీ సభ్యుడిగా అప్పగించడం జరిగింది. 1991లో అనారోగ్యం కారణంగా చికిత్స కోసం కొత్తగుడెం కు వెళుతున్న సమయంలో చత్తీస్గఢ్ పోలీసులు అరెస్ట్ చేసి జగదల్పూర్ జైలు తరలించగా, ఒక సంవత్సరం అనంతరం రూబెన్ మరో ముగ్గురు ఖైదీలతో కలసి జైలు నుండి తప్పించుకున్నాడు. 1992 లో జైలు తప్పించుకున్న రూబెన్ తిరిగి మావోయిస్టు పార్టీ లో కలిసి ఏరియా కమిటీ సభ్యుడిగా కుంట, అబుజ్ మడ్ ప్రాంతాల్లో 1999 వరకు పనిచేసాడు. ఇదే సంవత్సరంలో సెంట్రల్ కమిటీ సభ్యుడు రావుల శ్రీనివాస్ ఏరామన్న గోపన్న నేతృత్వంలో బీజాపూర్ జిల్లా, గుండ్రాయి గ్రామానికి చెందిన పొడియం భీమే తో రూబెన్ కు వివాహం జరిపించారు. 2005 సంవత్సరం డివిజన్ కమిటీ సభ్యుడి పనిచేస్తున్న సమయంలో అనారోగ్యం కారణంగా పార్టీ ఆదేశాలతో రూబెన్ గుండ్రాయి గ్రామంలోనే భార్య, పిల్లలతో నివాసం వుంటూ, కోళ్లు, గొర్రెలు ఫారాలు నిర్వహిస్తూనే స్థానిక గ్రామ కమిటీలతో కలసి చురుకుగా పని చేసేవాడు. ఇదే సమయంలో మావోయిస్టు పార్టీ నాయకులతో పాటు దళ సభ్యులకు షెల్టర్, భోజన వసతులను కల్పిస్తూనే పోలీసుల కదలికలను గమనిస్తూ మావోయిస్టుల కు సమాచారం అందిస్తూ మావోయిస్టు పని చేసేవాడు. అనారోగ్యం తో బాధపడుతున్న రూబెన్, ఉద్యమంలో పాల్గోనడంలో శరీరం సహకరించక పోవడం. ముఖ్యంగా మావోయిస్టు సిద్ధాంతాలకు కాలం చెల్లిపోవడం, ప్రజలకు మావోయిస్టులపై వ్యతిరేకత రావడంతో పాటు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న పురావాస పథకాల ద్వారా ప్రశాంత వంతమైన వాతావరణంలో తన కుటుంబ సభ్యులతో జీవించాలని, నిర్ణయించుకొని పోలీసుల ఎదుట రూబెన్ లొంగిపోవడం జరిగిందని సీపీ తెలియజేశారు.**రూబెన్ పాల్పడిన నేరాల వివరాలు** కుంట దళ సభ్యుడిగా పనిచేసే సమయంలో పెద్ద కెడువాల్, పండోడు, పిడిమాల్, బండారిపాడు గ్రామాలకు చెందిన గ్రామస్తులను దళ సభ్యులతో కలసి హత్యలు చేయడంతో పాటు, ఎలమకొందా గ్రామ సర్పంచ్ ను హత్య చేసిన సంఘటనల్లో నిందితుడు.1988లో గొల్లపల్లి- మారాయి గూడ మార్గంలో పోలీసుల కాన్వాయిపై మావోయిస్టుల కలసి 20 మంది సి. ఆర్. పై. ఎఫ్ పోలీసులను దారుణంగా హత్య చేసి వారి ఆయుధాలను పట్టుకొని పోయిన సంఘటనలో నిందితుడు. 1990లో సెంట్రల్ కమిటీ సభ్యుడు గోపన్న తో కలసి తుర్లపాడు పోలీస్ స్టేషన్ పై దాడి చేసిన ఘటన లో రూబెన్ నిందితుడు. రూబెన్ పై 8 లక్షల రూపాయల రివార్డ్ వుందని పోలీస్ కమిషనర్ వెల్లడించారు.

# బిఆర్ఎస్ పార్టీ దొక కార్డ్ ఆవిష్కరించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి



**చిట్యాల అక్టోబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ దోక కార్డ్ ను ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గూట్ల తిరుపతి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలల సమయంలో ఎన్నికల ముందు ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారంటీలను అమలు చేసి పేద ప్రజల బడుగు బలహీన వర్గాల బతుకులను బాగు చేస్తున్నటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు ఈ రాష్ట్రం గత టిఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ రాష్ట్రాన్ని దోపిడీ చేసి 7 లక్షల కోట్ల రూపాయలను అప్పు చేసి కోట్ల రూపాయలను దిగ మింగి అప్పుల రాష్ట్రంగా అప్పచెప్పి పోయిన కేసీఆర్ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ రాష్ట్రా ప్రభుత్వానికి బాకీ ఉన్నారు. మా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి బాకీ లేదు..ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.ఎమ్మెల్యే సత్యనారాయణ రావు. అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల కష్టాలే తన వృత్తి వ్యాపారం ఎంచుకొని అహర్నిశలు ఈ ప్రాంత ప్రజల కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. అని అన్నారుస్థానిక సంస్థల ఎన్నికల్లో పూర్తిస్థాయిలో స్థానికంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తుందని భయంతో టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మండలలన్నీ ,ఊళ్ళు తిరుగుతూ ప్రజలకు మాయమాటలు చెబుతూ తమ ఉనికిని తమ పార్టీ ఉనికిని కాపాడుకోవడానికి ఆరాటపడుతున్నారు కానీ వారి మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు అన్నారు స్థానిక పోరులో టిఆర్ఎస్ పార్టీ గల్లంతవుడు ఖాయమని కాంగ్రెస్ జెండా ఎగరడం తథ్యమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ముఖిరాల మధు వంశీ కృష్ణ , మండల మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు కామిడి రత్నాకర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య, జిల్లా కార్యదర్శి చిలుకల రాయకుమురు, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శిలు గడ్డం కొమరయ్య, గుండె పు రెడ్డి రవీందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్, ఏకు రవీందర్, సీనియర్ నాయకులు బుర్ర మల్లేష్ గౌడ్ ,చిలుముల రాజమౌళి ,గుర్రపు నరసయ్య, ఆకుల ఆది రెడ్డి, ఆకుల రవీందర్ ,శనిగరం మొగిలి ,ఆరెపల్లి నరసింహారావు గుర్రపు అశోక్ ,అంకం సురేష్ ,గుర్రపు తిరుపతి పాల్గొన్నారు.



# గడప గడపకు బిజెపి నినాదం ప్రతిధ్వనించాలి

- ఎన్నిక ఏదైనా విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలి
- కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల ముందుంచాలి
- బిజేపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** భారతీయ జనతా పార్టీ నినాదం గడప గడపకు ప్రతిధ్వనించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు స్పష్టం చేశారు. మంగళవారం పార్టీ జిల్లా కార్యాలయంలో నూతనంగా నియమితులైన జిల్లా కార్యవర్గ సభ్యులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ పార్టీ పటిష్ఠత, ప్రజల మద్దతు, క్రమశిక్షణపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నెల్లూరి మాట్లాడుతూ... బిజెపి ఇక కోటల్లో లేదా కార్యాలయాల్లో కాదు, గడప గడపలో ఉండాలని అన్నారు. బిజెపి ఎక్కడుంది అని ప్రశ్నించే వారికి ఇప్పుడు సమాధానం ఒక్కటే – ప్రతి గడపలో బిజెపి ఉంది. ప్రతి ఇంటిలో మోడీ ఆలోచనలే అని మారుమ్రోగాలని ఆయన ఉత్సాహంగా వ్యాఖ్యానించారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పనిచేయాలని సూచించారు. రోజుకు కనీసం 14 గంటలు పార్టీ కోసం కేటాయించాలని, గ్రామస్థాయి నుండి పట్టణాల వరకు ప్రతి ఓటరుతో సంబంధం పెంచుకోవాలి అని సూచించారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల ముందు బలంగా ప్రస్తావించాలన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, హామీలు ఇచ్చి ఆచరణలో పూర్తిగా విఫలమైందన్నారు. కానీ బిజెపి ఇచ్చిన మాట వృథా కాదు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం ప్రజల జీవన ప్రమాణాలను పెంచుతోందన్నారు. ప్రజలకు ఈ సత్యం తెలియజేయడం ప్రతి బిజెపి కార్యకర్త బాధ్యత అని ఆయన అన్నారు."ఎన్నిక ఏదైనా – అది గ్రామపంచాయతి అయినా, మున్సిపల్ ఎన్నిక అయినా లేదా పార్లమెంట్ అయినా – విజయం మాత్రం బిజెపిదే కావాలి. ఓటు శాతం కంటే విశ్వాస శాతం పెరగాలి. ప్రజల మనసుల్లో బిజెపి విశ్వాసాన్ని నింపాలి. క్రమశిక్షణ, కృషి, కృతనిశ్చయం ఇవే మన పార్టీ బలం అన్నారు. మనం పాదాలమీద నిలబడి పనిచేస్తే ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించగలుగుతాం అని ఆయన స్పష్టం చేశారు. జిల్లా కమిటీ నాయకులు తమ పరిధిలోని శక్తికేంద్రాలను క్రమం తప్పకుండా పరిశీలించి వాటిని బలోపేతం చేయాలని సూచించారు. ప్రజలకు ఉన్న సమస్యలను క్రమం తప్పకుండా గుర్తించండి, వాటి పరిష్కారం కోసం అధికారులతో చర్చించండి. సమస్య పరిష్కారమే ప్రజల్లో నమ్మకం కలిగే మార్గం అని తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి స్థానంలో బిజెపి పోటీ ఖాయం అని వెల్లడించారు. ఎవరెవరు ఎక్కడ పోటీ చేయాలనుకుంటున్నారో వివరాలను వెంటనే పంపించండి. అర్హులైన వారికి తగిన అవకాశాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి స్థానంలో గెలవడమే లక్ష్యంగా ముందుకెళ్లాలని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు నూతన కమిటీ సభ్యులందరినీ అభినందించి సన్మానించారు. నూతనంగా నియమితమైన కార్యవర్గ సభ్యులు పార్టీ పట్ల తమ కృతజ్ఞతలు తెలియజేసి, జిల్లా అధ్యక్షుడి మార్గదర్శకత్వంలో పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు గుత్తా వెంకటేశ్వరరావు, నాయుడు రాఘవరావు, నలగట్టు ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోది పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్



**కర్నూలు అక్టోబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అక్టోబర్ 16న భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్రమోది శ్రీశైలం, కర్నూలుకు రానున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సంధర్భంగా మంగళవారం ఓర్వకల్లు మండలం, నన్నూరు రాగమయూరి లో బహిరంగ సభ, పార్కింగ్ ప్రదేశాలు, రూట్ డైవర్షన్స్, హెలిప్యాడ్ ఏర్పాట్ల ను పరిశీలించారు. బహిరంగసభకు కర్నూలు, నంద్యాల జిల్లాలోని నలుమూలల నుండి వచ్చే రూట్లను స్వయంగా పరిశీలించారు. జిల్లా పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు , సలహాలు చేశారు. ప్రధాని పర్యటనకు సంబంధించి భద్రతాపరమైన అంశాలను, ఇతర ఏర్పాట్ల పై జిల్లా ఎస్పీ కూలం కషంగా ఇతర అధికారులతో చర్చించారు. ప్రజలు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున, తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ప్రధానమంత్రి పర్యటన అత్యంత ప్రతిష్టాత్మకమైనదని, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అధికారులు పూర్తి సమన్వయంతో, సమర్థవంతంగా తమ విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. భద్రతా ఏర్పాట్లలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వ యంతో పని చేయా లని జిల్లా ఎస్పీ కోరారు. జిల్లా ఎస్పీ వెంట ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా , కర్నూలు ఆర్ డిఓ సందీప్ కుమార్ , డిఎస్పీలు , సిఐలు , ఎస్సైలు, ఇంటెలిజెన్స్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఆదికవి శ్రీ మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని, మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... మహాకవి వాల్మీకి ఆధ్యాత్మికవేత్తగా రామాయణ కావ్యం రచించి ఆదికవిగా వెలుగొందారని, రామాయణం ద్వారా అనేక విలువలను సమాజానికి అందించారని అన్నారు. రామాయణం ద్వారా ఆదర్శ మానవుడికి ఉండవలసిన లక్షణాలు, మానవ సంబంధాలు, విలువలను మహాకవి మనందరికీ బోధించారని అన్నారు. ఆదికవి శ్రీ మహర్షి వాల్మీకి జయంతిని జరుపుకోవడం సంతోషకరమని తెలిపారు. అనంతరం వక్తలు మహర్షీ వాల్మీకి జీవిత విశేషాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి గుడికందుల జ్యోతి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, కలెక్టరేట్ సిబ్బంది, బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పోషణ అభియాన్ పోషణ మాసం కార్యక్రమం

**షాద్ నగర్, అక్టోబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :**షాద్ నగర్ పట్టణం లోని ఫరూక్ నగర్ లోని 13.వ అంగన్వాడీ సెంటర్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగ సూపర్ వేజర్ వెంకటమ్మ హాజరై ఆమె మాట్లాడుతు తల్లులకు పిల్లలకు బయట తిన్ను బండ్డారాలు తినిపియ్యకూడదని సూచనలు చేశారు మంచి పోషకాఆహారం తినిపించాలని తల్లులకు తెలియజేశారు. అలాగే ఈ కార్యమనికి హాజరైనా తల్లులచే అలాగే పిల్లలచే ప్రతీజ్ఞ చేయచడం జరిగిందని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఫరూక్ నగర్ చెందిన అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు పాల్గొన్న వారిలో కే. పుష్పలత. కే. వసంత డి. శోభారాణి నుశ్రత్ బేగం సి. కవిత రేణుక దేవి మరియు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: చిట్యాల సిఐ మల్లేష్





**చిట్యాల, అక్టోబర్ 7 (పిసిడబ్ల్యూ న్యూస్) :**జిల్లా SP కిరణ్ ఖారే IPS ఆదేశాలతో చిట్యాల పోలీసుల అధ్వర్యంలో లక్మిపూర్ తండా ఏరియాలో కార్డాన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ హాజరు అయ్యి మాట్లాడుతూ., ప్రజలందరూ 4G( గంజాయి,గుట్కా, గుడుంబా మరియు గ్యామ్బ్లింగ్ ) నిర్మూలనలో పోలీస్ వారికి సహకరించాలని కోరారు.మరియు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,అపరిచిత వ్యక్తులకు ఎటువంటి వ్యకిగత సమాచారం ఇవ్వరాదని కోరారు, అలాగే రోడ్డు భద్రత,ట్రాఫిక్ రూల్స్ పాటించాలని,హెల్మెట్ ధరించాలని, డయల్100, శే టీమ్స్, సీసీటీవీ కెమెరా ల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో నాలుగు సెర్చ్ టీంలు ఏర్పడి దాదాపు 110 ఇళ్లని చెక్ చేసి సరియైన ధృవ పత్రాలు లేని 8వెహికల్స్ ను సీజ్ చేయడం జరిగింది.మరియు 350 లీటర్ ల గుడుంబా పానకం ను ధ్వంసం చేసి 10 లీటర్ ల గుడుంబా సీజ్ చేసి ఇద్దరు వ్యక్తుల పై కేసు నమోదు చేయడం జరిగింది.ఇందులో చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్, మొగుళ్ళపల్లి ఎస్సై అశోక్ కుమార్, చిట్యాల ఎస్సై శ్రావణ్ కుమార్, డబ్ల్యూ ఎస్ ఐ హేమలత మరియు 32 మంది సిబ్బంది పాల్గొన్నారు